

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

గురువారం | 30 | అక్టోబర్ | 2025 | పేజీలు : 20






## నీట మునిగిన రైల్వే లైన్లు

- జిల్లా వ్యాప్తంగా నిలిచిన పలు రైళ్లు
- డోర్నకల్ రైల్వే జంక్షన్ ప్లాట్ ఫాం పైకి చేరిన వర్షపు నీరు
- సుమారు 2గంటల పాటు నిలిచిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్
- గూడ్స్ రవాణా సైతం నిలిపి వేసిన రైల్వే అధికారులు
- పలు రైళ్ల సేవలకు అంతరాయం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తూఫాన్ కారణంగా ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైళ్ల సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. దాదాపు 5గంటల నుంచి కురుస్తున్న వర్షంతో వరద నీరు భారీగా రైల్వే స్టేషన్లలోకి వచ్చి చేరుతోంది. అయితే మహబూబాబాద్, గార్ల, గుండ్రాతి మడుగు, డోర్నకల్ జంక్షన్ లలో రైల్వే ట్రాక్ నీటిలో మునిగిపోవటంతో ముందు జాగ్రత్తగా పలు రైళ్లను జిల్లా పరిధిలోనే నిలిపివేశారు. డోర్నకల్ రైల్వే జంక్షన్ పూర్తిగా జలమయవగా ఒకటో నెం ఫ్లాట్ ఫాం పైకి నీరు చేరింది. సుమారు రెండు గంటల క్రితం గొల్కొండ ఎక్స్ ప్రెస్, ఓ గూడ్స్ రైళ్లను డోర్నకల్ జంక్షన్ లోనే నిలిపి వేశారు. అదే విధంగా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ లో కృష్ణా ఎక్స్ ప్రెస్, గార్ల సమీపంలో గూడ్స్ రైలును కూడా నిలిపివేశారు. వర్షం తగ్గుముఖం పట్టే పరిస్థితి లేకపోవటంతో వరద మరింత పెరిగే అవకాశం ఉండటంతో మిగతా 2లో..

- విరుచుకుపడిన మొంథా
- నీట మునిగిన కాలనీలు
- డోర్నకల్, వరంగల్ రైల్వే స్టేషన్ ల వద్ద పట్టాల పైకి వచ్చిన వర్షపు నీరు
- నిలిచిపోయిన రైళ్లు
- వర్షపు నీటిలో పడి మహిళ మృతి
- నేడు పాఠశాలలకు సెలవు

# బీభత్సం

సూర్య ఉమ్మడి బ్యూరో, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: మెంథా తుఫాన్ బుధవారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో అతలాకుతలం సృష్టించింది. వాతావరణ శాఖ వరంగల్ హనుమ కొండ జనగామ జిల్లాలను రెడ్ అలర్ట్‌గా ప్రకటించింది. ఎడ తెరిపిలేని వర్షాలు దాటికి వరంగల్ హనుమకొండ నగరాల లోని ప్రధాన రోడ్డు కాలనీలు పూర్తిగా జలమయమయ్యాయి.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, అక్టోబర్ 29 ,మేజర్ న్యూస్: మొంథా తుఫాను ప్రభావం తో కురుస్తున్న భారీ వర్షాలతో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ, మార్కెటింగ్, మిగతా 5లో..

## వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



సూర్య ఉమ్మడి బ్యూరో వరంగల్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ : వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట మిగతా 2లో..



## మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

3లో

నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి

పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజా

# నీట మునిగిన రైల్వే లైన్లు



మొదటి పేజీ తరువాయి..

రైలు సర్వీసులకు అంతరాయం ఏర్పడనున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. అయితే గోల్కొండ రైలులో సుమారు 220మందికి పైగా ప్రయాణికులు ఉండగా డోర్నకల్ జంక్షన్ లో కనీస సదుపాయాల లభించక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. కొంత మంది ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుని రోడ్డు మార్గం ద్వారా వెళ్తుండగా సుదూరా ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విజయవాడ నుంచి వస్తున్న వందే భారత్ ఎక్స్ ప్రెస్ ను కూడా ఖమ్మం జిల్లా పరిధిలోనే నిలిపి వేయనున్నట్లు సమాచారం. కాగా సీఐ చంద్రమౌళి ఆధ్వర్యంలో పోలీసులు ప్రయాణికులకు బిస్కెట్లు, వాటర్ బాటిళ్ల అందజేస్తున్నారు.మొంథా తూఫాన్ కారణంగా ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రైళ్ల సర్వీసులకు అంతరాయం ఏర్పడింది.

**రైల్వే స్టేషన్ ను సందర్శించిన కలెక్టర్, ఎస్పీ**

**పలు సహాయక చర్యలు చేపట్టిన అధికారులు**

ఉదయం నుంచి కురుస్తున్న వర్షంతో వరద నీరు భారీగా రైల్వే స్టేషన్లలోకి వచ్చి చేరగా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ సంబంధిత శాఖ అధికారులతో కలిసి వరద నీటిని క్లీయర్ చేయించారు. అయితే మహబూబాబాద్, గార్ల,






గుండ్రాతి మడుగు, డోర్నకల్ జంక్షన్ లలో రైల్వే ట్రాక్ నీటిలో మునిగిపోవ టంతో పలు రైళ్లను జిల్లా పరిధిలోనే నిలిపివేశారు. డోర్నకల్ రైల్వే జంక్షన్ పూర్తిగా జలమయవగా ఒకటో నెం ప్లాట్ ఫాం పైకి నీరు చేరింది. ఎడతెరిపి లేని వర్షంతో గొల్కొండ ఎక్స్ ప్రెస్, ఓ గూడ్స్ రైళ్లను డోర్నకల్ జంక్షన్ లోనే నిలిపి వేశారు. అదే విధంగా గుండ్రాతిమడుగులో కోణార్క్ ఎక్స్ ప్రెస్, మహబూబాబాద్ లో కృష్ణా ఎక్స్ ప్రెస్, గార్ల సమీపంలో గూడ్స్ రైలును కూడా నిలిపివేశారు. అయితే గోల్కొండ రైలులో సుమారు 220మందికి పైగా ప్రయాణికులు ఉండగా డోర్నకల్ జంక్షన్ లో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ డోర్నకల్ చేరుకుని ప్రయాణికులకు అల్పాహారాన్ని అందించారు. అనంతరం స్టేషన్ అధికారులతో చర్చించి వరంగల్, హన్మకొండ, ఖమ్మం వైపు వెళ్లే ప్రయాణికులను ఆర్టీసీ బస్సుల ద్వారా రోడ్డు మార్గానా వారి గమ్యస్థానాలకు చేర్చారు.







## సీఎం కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 29,మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి అండ్ బి నుంచి 171 కోట్లు,పీఆర్ నుంచి 140 కోట్లు మొత్తం 311 కోట్లు మంజూరు చేసినందుకు గాను సీఎం రేవంత్ రెడ్డిని బుధవారం స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ చైర్మెన్ పొట్లపల్లి శ్రీధరరావు,లింగాల ఘనపూర్ మాజీ జెడ్పీటీసి గుడి వంశీధర్ రెడ్డి,మార్కెట్ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

మొదటి పేజీ తరువాయి..

రెవిన్యూ, డీఆర్డీఓ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రా లకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని తెలిపారు. తుఫాన్ ప్రభావం తగ్గే వరకు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా అధికారులు పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రాక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయిం చాలని అధికారులను ఆదేశించారు.తడిసిన ధాన్యం పాడవకుండా రైతులు వ్యవసాయ అధికారులు సూచించే పద్ధతులు పాటించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

చర్యలు చేపట్టాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం మంత్రి వరంగల్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ తో జిల్లా అధికారులతో మంత్రి మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉంటూ అవసరమైతే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. పునరావస కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేసి ప్రజలకు తరలించేలా పూర్తి సన్నదతో ఉండాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లోని అన్ని చెరువులు నిండి ఉన్నందున, ఆయా లోతట్టు ప్రాంతాల్లో ముందస్తుగా పునరావస కేంద్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తాసి ల్దారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయి లో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. జలమయమయ్యే ప్రాంతాలలో నిర్వాసితులైన ప్రజలకు భోజనం, వృద్ధులకు పండ్లు, పిల్లలకు ఓఆర్ఎస్ పాకెట్లు పంపిణీ చేయాలన్నారు.చెరువులు నిండి ఉధృతంగా ప్రవహిం చనున్న నేపథ్యంలో తాసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటువంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు. జిల్లాలో ఎక్కడైనా వరద ఉద్ధృతితో రోడ్లు తెగిపోయిన ఉధృతంగా ప్రవహించిన ఆయా ప్రాంతాల్లో ఆ గ్రామ ప్రజలు వెళ్లవద్దని సూచికలు ఇతర పరికరాలు ఏర్పాటు చేసి ప్రమాదాల బారిన పడకుండా చూడాలన్నారు. వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు చెరువులు కుంటలు లోని నీటిమట్టల ను ఎప్పటికప్పుడు గమనిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు .ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు .మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చేస్తూ క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , పారిశుద్ధ్య ఆరోగ్య సమస్యల పరంగా మరింత క్లిష్టమైనవి అని, అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముందు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు. ఏమైనా అత్యవసర పరిస్థితులను తన దృష్టికి గాని జిల్లా కలెక్టర్ల దృష్టికి గాని తీసుకురావాలని మంత్రి కొండా సురేఖ సూచించారు. అత్యవసర సహాయం కొరకు ప్రజలు వరంగల్, హన్మకొండ జిల్లా కలెక్టరేట్ 1800 425 3424, 9154225936, 1800 425 1115 గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 1800 425 1980, 9701999676 , విద్యుత్ కు సంబంధించిన సమస్యలను పీడీసీఎల్ ప్రధాన కార్యాలయంలో 1800 425 0028 ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లకు సంప్రదించాలని మంత్రి కొండా సురేఖ కోరారు.

# మేడారం సమ్మక్క సారలమ్మ దేవాలయ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## నాణ్యతతో కూడిన పనులు చేపట్టి పూర్తి చేయాలి

## పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస రాజు

తాడ్వాయి అక్టోబర్ 29మేజర్ న్యూస్ సూర్య : వచ్చే సంవత్సరం జనవరి 28 నుండి 31వ తేదీ వరకు జరుగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆర్ అండ్ బి ఈ ఎన్ సి మోహన్ నాయక్ తో కలిసి ఎస్.ఎస్.



తాడ్వాయి మండలం మేడారంలోని సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం అభివృద్ధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు .ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రెటరీ కె.ఎస్. శ్రీనివాస రాజు మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాంగణం పనులు,పలు చోట్ల చేపట్టిన రోడ్డు విస్తరణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు.గుత్తేదారులు సమయానికి అన్ని పనులను పూర్తి చేయాలని,ఆయా పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ నాణ్యత లోపించకుండా జాగ్రత్త పడాలని సూచించారు.మేడారం అమ్మ వాళ్ళని దర్శించుకోవడానికి వస్తున్న భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా



పనులు చేపట్టాలని,ప్రస్తుతం చేస్తున్న పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా ఉండాలని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ఈఒ వీరస్వామి ఆర్ ఆండ్ బి, పి ఆర్,ఎలక్ట్రిసిటీ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్,ఎండోమెంట అధికారులు,పూజారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో

## గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

గణపురం రూరల్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కార్తిక మాస ఉత్సవాల్లో భాగంగా





బుధవారం శుక్ల అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 29,మేజర్ న్యూస్(సూర్య): మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి బుధవారం పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ ఛైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, లింగాల ఘనపూర్ మాజీ జడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి,మాజీ మార్కెట్ ఛైర్మెన్ అన్నం బ్రహ్మ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఏఎంసి ఛైర్మెన్ తిరుపతి రెడ్డి



తొర్రూరుఅక్టోబర్ 29 మేజర్ న్యూస్ ( సూర్య): బాధిత కుటుంబాన్ని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి పరామర్శంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమర యోధురాలు కమలమ్మ సేవలు మరువలేనివని, ఆమె ఆదర్శ జీవితం గడిపి ప్రజల గుండెల్లో నిలిచారని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాళ్ల పెల్లి బిక్షంగౌడ్ మాతృమూర్తి తాళ్ల పెల్లి కనకమ్మ ఇటీవల మృతి చెందగా బుధవారం డివిజన్ కేంద్రంలోని రాజీవ్ నగర్ లోని వారి స్వగృహంలో బాధిత కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం కనకమ్మ చిత్రపటం వద్ద నివాళి అర్పించారు.బిక్షం గౌడ్ ను ఓదార్చి ఆర్థిక సాయం అందించారు. ఎన్నేళ్లు బతికామన్నది ముఖ్యం కాదని, ఎంతమంది గుండెల్లో స్థానం సంపాదించామన్నది ముఖ్యమని తెలిపారు.ఉన్న ఒక్క జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,ఆ కోవకు చెందిన మాతృమూర్తి కనకమ్మ అని తెలిపారు.ఆమె భర్త మరణించినా అధైర్య పడకుండా విలువలు,క్రమశిక్షణతో సంతానాన్ని కాపాడి ఉత్తమ పౌరులుగా తీర్చిద్దారని కొనియాడారు.అకాల మరణం తీరని లోటు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,బిజ్జాల వరప్రసాద్, తన్నేరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పేటలో వీధి కుక్కల స్వైర విహారం

## భయంతో బెంబేలెత్తు తున్న గ్రామస్తులు

## చోద్యం చూస్తున్న అధికారులు



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో వీధి కుక్కలు స్త్వైర విహారం చేస్తున్నాయి. గుంపులుగాసంచరిస్తూ. దాడులకు తెగబడు తున్నాయి. దీంతో ప్రజలు వాటిని చూస్తేనే బెంబేలెత్తిపోతున్నారు. ప్రధానంగా మండల పరిధిలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో వీధి కుక్కలు భయాందోళనకు గురి చేస్తున్నాయి. వాహనా లపై వెళ్తున్న వారిపై దాడులకు పాల్పడు తుండటంతో ఆందోళన చెందుతున్నారు. పౌల్ట్రీ యాజమానులు, చనిపోయిన కోళ్లను ఆరు బయట పడ వేయడంతో పాటు, చికెన్ సెంటర్ల నిర్వాహకులు మాంసాన్ని ఎక్కడ పడితే అక్కడ పడి వేస్తుండటంతో కుక్కల సంచారం ఆ ప్రాతంలో ఎక్కువగా ఉంటుంది. మాంసానికి అలవాటు పడిన కుక్కలు మహిళలు, చిన్నారుల పై దాడులు చేస్తు న్నాయి. అలాగే లేగదూడలపై దాడుల చేసి చంపి తింటు న్నాయి. కుక్కల నియంత్రణ లేక పోవడంతో గ్రామాలలో కుక్కల సంఖ్య గణ నీయంగా పెరిగింది. కుక్కల నియంత్రణకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య, ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: జిల్లా వ్యాప్తంగా ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు.బుధవారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రెవెన్యూ, పౌర సరఫరాలు, సంస్థ, వ్యవసాయ, సహకార, రవాణా, గ్రామీణాభివృద్ధి శాఖాధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలకు అనుసరించి ధాన్యం కొనుగోలు నిర్వహించాలని సూచించారు. ఈ సీజన్లో మొత్తం 44,396 హెక్టార్లలో వరి పంట సాగు జరిగిందని, దాదాపు 1.52 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరే అవకాశం ఉన్నందున, గత సంవత్సరం అనుభవాలను దృష్టిలో ఉంచుకుని పకడ్బందీగా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని అధికారులకు, మిల్లర్లకు సూచించారు.జిల్లాలో సహకార సంఘాలు, డిఆర్డీఏ ద్వారా 204 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి కోతలు ప్రారంభం అవుతున్నందున నిర్దేశించిన ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఎత్తైన ప్రదేశంలో ఏర్పాటు చేసి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి కేంద్రాన్ని పరిశీలించి ఏర్పాట్లుపై ధ్రువీకరణ నివేదికలు ఇవ్వాలని పేర్కొన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించేలా తగిన సంఖ్యలో లారీలు అందుబాటులో ఉంచాలని సూచించారు. కొనుగోలు తదుపరి తక్షణమే ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడ గన్నిసంచులు, టర్పాలిన్లు,ఎలక్ట్రానిక్ కాంటాలు, ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు, కనీస మద్దతు ధర వివరాలతో రెండు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ధాన్యంలో రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా ప్యాడి క్లీనింగ్ మిషన్లతో శుభ్రపరిచే చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు జరిగిన వెంటనే ఏపీఎంలు, సహకార సంఘాల సీసీలు రైతుల వివరాలను ట్యాబ్లో నమోదు చేయాలని, గరిష్టంగా 48 గంటల్లో రైతుల బ్యాంక్ ఖాతాల్లోకి నగదు జమయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకున్నా కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. అధికారులు సమన్వయం పాటిస్తూ ధాన్యం కొనుగోళ్లను పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు.అనంతరం ధాన్యం కొనుగోలు ప్రక్రియపై పవర్ పాయింట్ ద్వారా అవగహన కల్పించారు.ఈ సమావేశంలో రెవెన్యూ ఆదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డిఎం రాములు, సహకార అధికారి వాలియానాయక్, వ్యవసాయ అధికారి బాబురావు, డి ఆర్ డి ఓ బాలకృష్ణ, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్): మోంథా తుఫాను కారణంగా జిల్లాలోని అన్ని యాజమా న్యాల పాఠశాలలకు గురువా రం సెలవు ప్రకటించడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని పాఠశాలలకు, విద్యార్థులకు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు.

## నేడు విద్యా సంస్థలకు సెలవు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: మోంథా తుఫాను కారణంగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపద్యంలో అన్ని యాజమాన్యాల పాఠశాలలకు నేడు ( గురువారం) సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద నేడోక ప్రకటనలో తెలిపారు. అన్ని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు ఈ అత్యవసర సమాచారాన్ని తమ పరిధిలోని పాఠశాలలకు, విద్యార్థులకు, పేరెంట్స్ కు తెలియజేసి తగిన చర్యలు తీసుకోగలరని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ : వాతావరణ శాఖజిల్లా కి ఆరెంజ్ అలర్ట్ చేసిన నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్ వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డి ఆర్డీ ఓ సంబందిత శాఖల అధికారులను బుధవారం ఉదయం టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు రోజుల పాటు అవసరమైతే వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రాక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### నేడు జిల్లాలోని విద్యాసంస్థలకు సెలవు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల పరిస్థితిపై జిల్లా అధికారులతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో వరద పరిస్థితులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొంథా తుఫాను కారణంగా భారీ వర్షాలు ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోని వర్ష ప్రభావం స్థితిగతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. భారీ వర్షాల పరిస్థితులపై ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రాణ, ఆస్తి నష్టాలు కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలోని ఆయా ప్రాంతాల్లో వర్ష ప్రభావం, పరిస్థితి గురించి ఎప్పటికప్పుడు తెలియజేయాలన్నారు. ఎడతెరిపి లేకుండా మరిన్ని రోజులపాటు భారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో అధికారులు విధినిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి నష్టం వాటిల్లకుండా చర్యలు చేపట్టాలన్నారు. తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నందున పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవును ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరం అయితేనే బయటకు రావాలి

### సెలవులు రద్దు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా సూర్యప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా లో చేపట్టాలిసిన చర్యల గురించి అదనపు కలెక్టర్ లు, డీసీపీ,ఆర్డీ వో లు, ఏసీపీ లు, మున్సిపల్ కమిషనర్ లు, అన్ని శాఖలకు చెందిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వర్షాల నేపథ్యంలో ఎలాంటి జాగ్రత్త లు తీసుకోవాలో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ె దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల వల్ల ఎక్కడ కుడా ప్రాణ, ఆస్తి నష్టం కలగొద్దన్నారు. లో లెవల్ కాజ్ వే ల వద్ద అధికారులు అప్రమత్తం గా ఉండాలని వాటి మీదుగా ఎవరు దాటకుండా చూడాలన్నారు. రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్ అధికారులు వాటర్ లెవల్ మానటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలన్నారు. చేపల వేట కు కుడా ఎవరు వెళ్ళకూడదన్నారు. మున్సిపాలిటీ లలో కుడా లో లెవల్ కాలనీ లో తగు జాగ్రత్త లు తీసుకోవాలని శానిటేషన్ పనులు జరుగుతు ఉండాలని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ఇళ్ల లోకి వాటర్ పోకుండా ముందస్తు చర్యలు తీసుకువాలన్నారు.శిలవస్థ భవనాల్లో ప్రజలు ఉండకుండా చూడాలని,ఆ చుట్టూ పక్కల కుడా ఎవరు వెళ్లకుండా అవగాహన పరచాలని, దగ్గర లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రజలకు తెలియ జేయాలన్నారు. వైద్య పరంగా కుడా అధికారులు అప్రమత్తం గా ఉండాలని, 24 గంటలు మెడికల్ అధికారులు ఆసుపత్రుల్లో అందుబాటులో ఉండాలని తెలిపారు. వచ్చే రెండు రోజుల వరకు ఎవరికి సెలవులు లేవని అందరూ అధికారులు అందుబాటులో ఉండాలన్నారు.ఇరిగేషన్ కి సంబందించి చెరువు నిండినట్లయితే అవి తెగ కుండా పర్యవేక్షణ చేయాలని,విద్యుత్ కి సంబందించి ఏదైనా కరెంట్ పోల్, ట్రాన్స్ఫర్మార్ లు రిపేర్ వస్తే శాఖ కి సంబందించిన వారే అట్టి మరమ్మత్తు లు చేపట్టాలన్నారు.తాగు నీరు కలుషితం కాకుండా క్లోరినేషన్ చేస్తూ ఉండాలన్నారు.వర్షాల నేపథ్యంలోవరి కోత లు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని,ఆల్రెడీ ఉన్న ధాన్యం తడవకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంగా పని చేయాలని, క్షేత్ర స్థాయి లో ప్రతి శాఖ అధికారి అందుబాటులో ఉంటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.వర్షం ఎక్కువైతే అవసరమైన చోట ఆ ప్రాంత పాఠశాల కు మాత్రమే సెలవు ఇవ్వాలని, స్కూల్ కి వచ్చిన విద్యార్థులు జాగ్రత్త గా ఇంటికి వెళ్లేలా చూడాలన్నారు.జిల్లాలో కొనసాగుతున్న వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులు ఎదురైన వెంటనే స్పందించేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ 24/7 పనిచేస్తుందని కలెక్టర్ తెలిపారు. భారీ వర్షాల వల్ల వరదలు, ఇళ్లకు నష్టం, రహదారులు ధ్వంసం, చెట్లు కూలిపోవడం వంటి విపత్కర పరిస్థితులు ఎదురైన సందర్భంలో వెంటనే కంట్రోల్ రూమ్కు 9052308621 సమాచారం అందించాలాన్నారు .అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారన్నారు.

# అంధకారంలో నెక్కొండ




### విద్యుత్ సిబ్బంది తీరుపై ఆగ్రహం

### ఎడతెగని వర్షంతో తడిసి ముద్దైన నెక్కొండ

### నిలిచిన రాకపోకలు.. పొంగి పొర్లుతున్న వాగులు



నెక్కొండ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): తుఫాన్ ప్రభావంతో నెక్కొండ మండలంలో బుధవారం రోజంతా కుండపోత వర్షం కురుస్తూనే ఉంది. ఉదయం నుంచి రాత్రి దాకా వర్షం దంచి కొడుతుండడంతో వాగులు పొంగిపొర్లుతున్నాయి. మండలంలోని వివిధ గ్రామాలలో భారీ వర్షాలతో ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 162.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయినట్లు తెలుస్తోంది. చెరువుల మత్తడి పోస్తుండడంతో లో లెవెల్ కాజు వేలు కల్వర్టుల పైనుంచి భారీగా నీరు ప్రవహిస్తోంది. నెక్కొండ మండలం వెంకటాపురం తోపనపల్లి గ్రామాల మధ్య లో లెవెల్ కాజ్వే ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మహబూబాబాద్ వెళ్లే బస్సులను మధ్యాహ్నం నుంచే అధికార యంత్రాంగం నిలిపివేశారు ఈ మార్గంలో వాహనాల రాకపోకలపై పూర్తి నిషేధం విధించారు. మండలంలోని కొన్ని గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లోని కాలనీలో నీరు భారీగా నిలిచింది. కొన్ని ఇళ్లలోకి నీరు చేరింది.జిల్లా కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో మండలంలోని రెవెన్యూ పంచాయతీరాజ్ పోలీసు యంత్రాంగం అప్రమత్తమయింది. తహసిల్దార్ వేములపల్లి రాజకుమార్ ఎంపీడీవో లావణ్య మండల పంచాయతీ అధికారి దయాకర్ పసునూటి, ఎస్సై మహేందర్ లు భారీ వర్షాల నేపథ్యంలో వివిధ గ్రామాల నుంచి సమాచారం తెప్పించుకుంటూ క్షేత్రస్థాయిలో సిబ్బందికి సూచనలు ఇస్తున్నారు. తహసిల్దార్ ఎంపీడీవో ఎంపీవోలు మండలంలోని వెంకటాపురం లో లెవల్ కాజ్వే ఉధృతిని స్వయంగా పరిశీలించి స్థానికులను అప్రమత్తం చేశారు.గ్రామ పాలన అధికారులతో మాట్లాడుతూ అవసరమైన ఏర్పాట్లపై ముందస్తు జాగ్రత్తలపై చర్చించారు. మండలంలోని పలు ప్రాంతాలలో చెట్లు విరిగి విద్యుత్ తీగల పై పడిపోవడంతో విద్యుత్ సరఫరా ఉదయం నుంచి నిలిచిపోయింది. పత్తిపాక గుడ్డపై పిడుగు పడటంతో సమీపంలో ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ లో సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. నెక్కొండ పట్టణంతో సహా పాలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా లేక గ్రామాలు అంధకారంలో ఉన్నాయి. ముఖ్యంగా నెక్కొండ పట్టణంలో రాత్రి వరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించకపోవడంతో అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తులు మండిపడ్డారు సామాజిక మాధ్యమాల ద్వారా తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కరెంట్ బిల్లుల వసూలుపై చూపిస్తున్న శ్రద్ధ ప్రజలకు అత్యవసర సేవలు అందించడంలో కనపరచడం లేదని నిరసన వ్యక్తం చేశారు. తాగునీటి కోసం కూడా ఇబ్బందులు మొదలయ్యాయి.ఓవైపు భారీ వర్షం ,మరోవైపు విద్యుత్తు సరఫరా అంతరాయం కలగడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి తలెత్తింది. నెక్కొండ మండలంలోని వెంకటాపురం, చంద్రుగొండ, అమీన్ పేట, అప్పలరావుపేట మార్గాలలో లో లెవెల్ కాజ్వేలపై ఉధృతంగా నీరు ప్రవహిస్తుందడంతో పలు గ్రామాలకు మండలం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. అలాగే గుండ్రపల్లి - మడిపల్లి, కస్నా తండా - పెద్దకోరుపోలు, సూరిపల్లి - చిన్నకోరుపోలు, బంజరుపల్లి - ముదిగొండ గ్రామాలను నడుమ వంతెనలపై నీరు ఉదృతంగా ప్రవహిస్తుంది. నెక్కొండలోని పలు కాలనీలు, నాగారంలోని ఎస్సీ కాలనీలో భారీగా వరద నీరు చేరి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నాగారంలోని పలువురిని రైతు వేదికలోని సురక్షిత ప్రాంతంకు తరలించారు. నెక్కొండలో 162.2 వర్షపాతం నమోదైనట్లు తహసిల్దార్ రాజ్ కుమార్ తెలిపారు. మోౌథా తుఫాను ప్రభావంతో భారీనుంచి అతిభారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగుతున్నందున దాటే ప్రయత్నం చేయవద్దన్నారు. అలాగే చేపలవేటకు వెళ్లొద్దని, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న వారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని అధికారులు కోరుతున్నారు.







# అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలి

### దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ

### బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ, కుడా అధికారులతో వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని అభివృద్ధి పనుల పై సమీక్ష

### సమీక్ష సమావేశం లో పాల్గొన్న మేయర్ కమిషనర్





హనుమకొండ , అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. బుధవారం హనుమకొండలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ బల్దియా, ఇరిగేషన్, రెవెన్యూ, కుడా అధికారులతో వరంగల్ (తూర్పు) నియోజకవర్గంలోని అన్ని డివిజన్ లలో చేపట్టిన పూర్తయిన కొనసాగుతున్న అభివృద్ధి పనులను కూలంకుషంగా చర్చించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా అధికారులు అభివృద్ధి పనుల తీరు ను తెలియజేస్తూ వరంగల్ (తూర్పు) నియోజకవర్గం లోని 24 డివిజన్ల లో ఇప్పటివరకు 673 పనులను 108 కోట్లతో చేపట్టగా అందులో 25 కోట్లతో 360 పనులు పూర్తి కావడం జరిగిందని తెలిపారు . 19 కోట్ల తో చేపట్టిన 69 అభివృద్ధి పనులు వివిధ పురోగతి దశలో కొనసాగుతున్నాయని ఇంకా 53 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. 20 కోట్లతో చేపట్టిన 63 పనులు టెండర్ దశలో ఉన్నాయని , 12 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే 50 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆయా అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఇంకను టెండర్ పూర్తి కానీ పనులను త్వరితంగా టెండర్ ప్రక్రియను పూర్తి చేసి ఆయా పనులను కూడా ప్రారంభించి వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కొన్ని డివిజన్లలో టెండర్ పూర్తి అయినను కాంట్రాక్టర్లు పనులను చేపట్టడం లేదని పలువురు కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకురాగా వెంటనే ఆయా కాంట్రాక్టర్ల టెండర్లు రద్దుచేసి టెండర్ ను రీ కాల్ చేసి ఇతర కాంట్రాక్టర్ లకు కేటాయించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వరంగల్ సర్కిల్ లో ఈఈ, డిఈ స్థాయి అధికారులు పూర్తి స్థాయి లో లేనందున పనులు సక్రమంగా జరగడంలేదని పలువురు కార్పొరేటర్లు మంత్రి దృష్టికి తీసుకురా గా హనుమకొండ వరంగల్ డివిజన్ లకు సమాంతరంగా ఇంజనీరింగ్ అధికారులు, ఇతర సిబ్బంది ఉండాలని, వరంగల్ సర్కిల్ కు వెంటనే రెగులర్ ఈఈ ను నియమించాలని కమిషనర్ ను ఆదేశించారు. ప్రతి డివిజన్ లో సమగ్ర పారిశుద్ధ్య నిర్వహణ గాను ట్రాక్టర్లు స్వచ్ఛ ఆటోలు పారిశుద్ధ్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడాలని సానిటేషన్ అధికారులను మంత్రి ఆదేశించారు. తమ డివిజన్ లలో స్మశాన వాటిక లకు ప్రహరీ గోడలు, డ్రైన్ లు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని ,చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా డివిజన్ లలో పోల్ షిఫ్టింగ్ చేయాలని కార్పొరేటర్లు కోరగా స్పందించిన మంత్రి సంబంధిత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రణాళిక బద్ధంగా అన్ని డివిజన్లకు జెసిబి లు పంపేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. 4 కోట్లతో పోల్స్ షిఫ్టింగ్ లకు టెండర్ పిలవడం జరిగిందని పేర్కొన్నారు. శానిటేషన్ నిర్వహణ సక్రమంగా జరగడంలేదని కార్పొరేటర్లు శానిటేషన్ సిబ్బంది సక్రమంగా రావడం లేదని మంత్రి దృష్టికి తీసుకురాగా ఐసిసిసి ద్వారా చెత్త సేకరణ,తరలింపు వాహనాలను స్ట్రీమ్ లైన్ చేయడం జరిగిందని నెల రోజుల్లో పూర్తిస్థాయిలో అందుబాటు లోకి వచ్చే అవకాశం ఉందని అనంతరం ఈ సమస్య ఉత్పన్నం కాదని మేయర్ ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వివిధ డివిజన్ లకు చెందిన కార్పొరేటర్ల తో పాటు బల్దియా అదనపు కమిషనర్ చంద్రశేఖర్ కుడా సి పి ఓ అజిత్ రెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ , జిల్లా ఇరిగేషన్ అధికారి కిరణ్ కుమార్, ఆర్డీఓ సుమ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు,

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 29,మేజర్ న్యూస్(సూర్య):భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని , ముంపు ప్రాంతాల్లో దాన్యాన్ని దగ్గర లోని సురక్షిత ప్రాంతాలకు తీసుకువెళ్లాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సూచించారు. రానున్న రెండు, మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధానంగా వర్షం సమయంలో చెట్ల కింద, పాడైన భవనాలు కింద, శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదన్నారు. అలాగే వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు కరెంటు వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలని కరెంటు స్థంభాలు, ట్రాన్సాపార్మర్స్, ముట్టుకోరాదని కోరారు. వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు, చెరువుల వద్ద కు వెళ్ళవద్దని తెలిపారు. ప్రజలు అత్యవసర సమయాల్లో మాత్రమే బయటకు వెళ్లాలన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వ విభాగాలు, రక్షణ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో జిల్లా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 9052308621కు సమాచారం ఇవ్వాలని తెలియజేశారు.

### అంతరాష్ట్ర చెక్ పోస్టు ప్రారంభించిన ఆదనపు కలెక్టర్



వాజేడు అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య ;ములుగు జిల్లా వాజేడు మండలం లోని చెరుకూరు గ్రామం వద్ద అంతరాష్ట్ర వరి ధాన్యం చెక్ పోస్ట్ ని శ్రీయుత అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) శ్రీ ఇఏ. మహేందర్ కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు., ఆడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఇతర రాష్ట్రాల నుంచి వరి దాన్యం తెలంగాణ లోనికి రాకుండా కట్టడి చేయాలని, ఈ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలు విధులు నిర్వహిాంచాలని ఏ ఈ ఓ హరీష్ కు, చెక్ పోస్ట్ సిబ్బందికి పలు సూచన చేశారు., ఈ కార్యక్రమం లో జిల్లా పౌర సరఫరా ల మేనేజర్ రాంపతీ , సివిల్ సప్లై అధికారి ఫైజల్ హుస్సేన్ , తహసీల్దార్ శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ రాంసింగ్, ఏ ఈ ఓ హరీష్, గిర్దావర్ కుమారస్వామి మరియు చెక్ పోస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# సైకిల్ రైడర్స్‌లో జోష్ నింపిన పోలీస్ కమిషనర్

హనుమకొండ సూర్యప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకోని నిర్వహించిన సైకిల్ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తో పాటు, యువత, విద్యార్థులు,చిన్నారులు, పోలీసులు ఉత్సహంగా పాల్గోన్నారు. ఈ ర్యాలీలో వరంగల్ పోలీస్ కమిషనర్తో పాటు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి వరుణ్ రెడ్డి, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ లు పాల్గొన్న ర్యాలీ కి అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్ లు పచ్చా జెండా ఉపి సైకిల్ ర్యాలీని ప్రారంభించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయము నుండి అంబేద్కర్ సెంటర్, ఆదాలత్ సెంటర్, హన్మకొండ కలెక్టర్ కార్యాలయం నుండి తిరిగి ఇదే మార్గం నుండి నక్కలగుట్ట మీదగా పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్నారు. ర్యాలీ లో వరంగల్ పోలీస్ కమిషనర్ సైకిలింగ్ రైడర్లో్ కల్సి పోలీస్ అమర వీరులకు




జోహర్లు నినాదాలు చేస్తు రైడర్స్ ను ఉత్సహపర్చారు. అనంతరం సైకిల్ ర్యాలీ లో పాల్గోన్న సైకిల్ రైడర్లకు పోలీస్ అధికారుల చేతుల మీదుగా సర్టిఫికేట్లను ప్రధానం చేసారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ ప్రతి రోజు సైకిలింగ్ చేయడం ద్వారా మరింత ఆరోగ్యంగా ఉండడంతో పాటు, రోజంతా ఉత్సహంగా తమ విధుల్లో రాణించవచ్చని, ప్రతి ఒక్కరు సైకిలింగ్ కోసం కొద్ది సమయాన్ని కేటాయించడం ద్వారా ఆరోగ్య సమస్యలు దూరం కావవ్చని తెలిపారు. అలాగే పోలీస్ అమరవీరులను స్మరిస్తూ నిర్వహించిన ర్యాలీలో పాల్గోన్న ప్రతి ఒక్కరికి




పోలీస్ అమరవీరుల కుటుంబాలతో పాటు, పోలీసుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ కమిషనర్, ఎన్.డి.పి సి.ఎల్ సి యం డి మాట్లాడుతూ నిత్యం సైకిలింగ్ చేయడం మన ఆరోగ్యాన్ని పరి రక్షించుకోవచ్చని, సైకిలింగ్ చేయడం రోజు వారి అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. ర్యాలీలో అదనపు డిసిపి లు, శ్రీనివాస్, ప్రభాకర్, బాలస్వామి, ఏ ఎస్పీ శుభం, ఏసిపిలు జితేందర్ రెడ్డి, నర్సింహా రావు, అనంతయ్య, నాగయ్య, సత్యనారాయణ, ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఏ.జే పెడల్స్ యాజమాన్యం, ట్రైసిటి సైకిల్ రైడర్స్, పబ్లిక్ గార్డెన్స్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, నిట్ కళాశాల విద్యార్థులతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గోన్నారు.










# మేడారం వచ్చే భక్తులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

### విద్యుత్ పనులపై అధికారులతో సమీక్ష

### ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి



తాడ్వాయి అక్టోబర్ 29మేజర్ న్యూస్ సూర్య : వచ్చే యేడాది జనవరి 28 నుండి 31 వరకు జరిగే మహా కుంభమేళాలగా తలపించే మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందజేయాలని టీఎస్ ఎన్పీడీసీఎల్ సిఎండి వరుణ్ రెడ్డి అన్నారు. బుధవారం మేడారం విద్యుత్ పనులపై సమీక్షించి ములుగు జిల్లాలోని ములుగు డివిజన్, ఏటునాగారం డివిజన్ పరిధిలోని డివిజనల్ ఇంజనీర్లు,అసిస్టెంట్ డిజైన్ ఇంజనీర్లు,అసిస్టెంట్ ఇంజనీర్లు,సబ్ ఇంజనీర్లతో



సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా జాతరకు కావలసిన సామాగ్రి,మ్యాన్ పవర్ అన్నిటిని సమకూర్చుకొని అందరు కూడా ఈ మహా జాతరను ఒక అదృష్టంగా భావించి,మెరుగైన నాణ్యమైన సరఫరా అందించి సంస్థకు మంచి పేరు తీసుకురావాలని సూచించినారు. మేడారం మహా జాతర పనులను పస్రా సబ్ స్టేషన్ నుండి మొదలుకొని నార్లపూర్,కొత్తూరు, తాడ్వాయి,మేడారం న్యూ సబ్ స్టేషన్



టెంపుల్,ఆర్టీసీ బస్టాండ్,చిలకలగుట్ట,జంపన్న వాగు పరిసరాలను పరిశీలించారు.ఈ సమావేశంలో డైరెక్టర్ ఆపరేషన్ టి మధుసూదన్ డైరెక్టర్,వి మోహన్ రావు, డైరెక్టర్ ప్రొడక్ట్స్, చీఫ్ జనరల్ మేనేజర్ రాజు చౌహాన్,ములుగు ఇంచార్జ్ ఎస్సీ మల్సూరు నాయక్, డిఈ నాగేశ్వరరావు,ఎమ్మార్ టి కన్స్ట్రక్షన్ ,సివిల్, ఆపరేషన్ అధికారులు పాల్గొన్నారు .

# రహదారుల వద్ద అలర్ట్ గా ఉండాలి

### వర్షపు నీరు ఆగకుండా వెంటనే చర్యలు చేపట్టాలి

### రవాణా పరం గా ఇబ్బందులు రావద్దు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా సంబంధిత అధికారులు అప్రమత్తం గా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.వాతావరణ శాఖజిల్లా కి రెడ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో జిల్లా





లోని పలు ప్రాంతాలను బుధవారం కలెక్టర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు.హన్మకొండ - హైదరాబాద్ హై వే మార్గం లో గల రఘునాథ్ పల్లి బ్రిడ్జి వద్ద వర్షపు నీరు ను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు తొలగిస్తూ ఉండాలని అక్కడ ఆగకుండా తగు చర్యలు తీసుకోని రవాణా పరం గా ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీస్, రెవిన్యూ, ఆర్ అండ్ బి తదితర శాఖ ల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అలాగే జనగామ పట్టణం లో ఎక్కడ కుడా వర్షపు నీరు ఆగకుండా ట్రాఫిక్ సమస్య తలెత్త కుండా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమం లో డీసీపీ రాజ మహేంద్ర నాయక్, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు





## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాల దృష్ట్యా బుధవారం బల్దియాలోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుండి కమిషనర్ చాహాత్ బాజ్ పాయి, పరిస్థితులను పర్యవేక్షిస్తూ, ఇంజనీరింగ్, శానిటేషన్ శాఖాధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఎక్కడైనా నీటమునిగిన ప్రాంతాలు, మాన్హోల్స్ తెరుచుకున్న ప్రాంతాలు, డ్రైనేజ్ అవరోధాలు లాంటి అంశాలను తక్షణమే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా క్షేత్ర స్థాయిలో సిబ్బంది నిరంతర పహారా విధులు నిర్వహించాలని, అవసరమైతే అత్యవసర సిబ్బంది, యంత్రాంగం సిద్ధంగా ఉంచాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా వర్షపాతం స్థితి, ట్రాఫిక్ అప్డేట్స్, ఫీల్ రెస్పాన్స్ టీమ్ల పనితీరు వంటి అంశాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. ప్రజలు ఎటువంటి సమస్యలను ఎదుర్కొన్నా బల్దియా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980 ద్వారా సమాచారం ఇవ్వాలని, అధికారులు తక్షణ చర్యలు తీసుకుంటారని ఆమె తెలిపారు. వర్షాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరంలేని ప్రయాణాలు మానుకోవాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

### నగర మేయర్ గుండు సుధారాణి

### బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో

### పునరావాస బాధితులకు పరామర్శ

వరంగల్ టౌన్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: లోతట్టు ప్రాంతాల ప్రజలు పునరావాస కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఆశ్రయం కోల్పోయిన పునరావాస బాధితుల కోసం బల్దియా పరిధి లోని 40 వ డివిజన్ బీరన్న కుంట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని మేయర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి ఆశ్రయం పొందుతున్న బాధితులను పరామర్శించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణం గా జలదిగ్బంధంలో చిక్కుకొన్న వారికి పునరావాసం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు . బుధవారం నగరంలోని 40 డివిజన్ బీరన్న కుంట లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పునరావస కేంద్రాన్ని సందర్శించి వర్షాల ప్రభావంతో తాత్కాలికంగా తరలించబడిన ప్రజల కోసం ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రంలో ఆహారం, తాగునీరు, వైద్యసేవలు, విద్యుత్ సరఫరా, శౌచాలయాలు వంటి అవసరమైన సౌకర్యాలను పరిశీలించి పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి తగిన సౌకర్యాలు అందేలా చూడాలని, అలాగే శానిటేషన్ చర్యలను నిరంతరంగా కొనసాగించాలని ఆదేశించారు. పిల్లలు, వృద్ధులు, గర్భిణీలు వంటి సున్నిత వర్గాల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించి మాట్లాడుతూ ప్రజల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యమని, వర్షాల కారణంగా ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ప్రజలకు ప్రాణ నష్టం జరగకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బల్దియా ప్రధాన కార్యాలయంలో టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1980 ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఫిర్యాదులను సేకరించి వెంటనే సహాయక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ నగరంలో సుమారు 45 ప్రాంతాలు జలమయ మయ్యాయని, బల్దియా ఆధ్వర్యంలో డి ఆర్ ఎఫ్, ఇంజనీరింగ్, శానిటరీ అధికారులతో 7 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చిక్కుకొన్న ప్రజలను ప్రస్తుతం ఏర్పాటై చేసిన 12 పునరావాస కేంద్రాలకు సుమారు 1200 మంది బాధితులను సురక్షితంగా తరలిస్తున్నట్లు తెలిపారు. వీరికి ఉచితంగా భోజనం, తాగునీరు, వైద్యసేవలు, విద్యుత్ సరఫరా,కల్పించడం జరుగుతుందని అన్నారు. వరంగల్ నగరంలో 30 కాలనీలు, హన్మకొండలో





15 కాలనీలు జలదిగ్బంధం లో ఉన్నాయని వరంగల్ లోని ఆరేపల్లి వ్యవసాయ పరిశోధన కేంద్రం, ఏనుమాములలోని శుభం గార్డెన్స్, కొత్తవాడలోని లక్ష్మీ గార్డెన్, మంగమ్మ కుంటలోని సిపిఐ ఆఫీస్, లెనిన్ నగర్ కమ్యూనిటీ హాల్, కాశి కుంట చర్చ్, సమాజ భవన్, నందీశ్వర గార్డెన్, బీరన్న కుంట లోని ప్రభుత్వ పాఠశాలలో హన్మకొండలో 3 పునరావాస కేంద్రాలు,100 ఫీట్ లోని పిఎఫ్ ఆఫీస్ లో సుబేదారి పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ ఎన్ గ్రాండ్ హోటల్, గుండ్ల సింగారంలోని సాయిబాబా ఫంక్షన్ హాల్ లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పునరావస కేంద్రాలకు సుమారుగా 1200 సురక్షితంగా తరలించినట్లు మేయర్ తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ రవి సీఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, ఎస్ ఈ సత్యనారాయణ ఎం హెచ్ ఓ డా.రాజేష్, ఇంజనీరింగ్, శానిటేషన్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలెక్టరేట్ లో అత్యవసర సేవలకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: భారీ వర్షాల నేపథ్యం లో హనుమకొండ జిల్లా కలెక్ట రేట్ లో ప్రజలకు అత్యవసర సేవల నిమిత్తం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తెలిపారు. మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ద్వారా సేవలను 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ 7981975495 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. వరదల కారణంగా అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులో తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ప్రజలను కోరారు.

## తుఫాను నేపథ్యంలో

## జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: తుఫాన్ వల్ల జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించిన సమీక్షలో రెవెన్యూ, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, భూపాలపల్లి, మహదేవ్పూర్ - 1, 2 డివిజన్ల ఇరిగేషన్ అధికారులు, వ్యవసాయ శాఖ, జిల్లా వైద్యాధికారి, ఆసుపత్రుల సమన్వయ అధికారి, విద్యుత్, విద్యా, ప్రణాళిక, సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, నదులు-వాగుల్లో పెరుగుతున్న ప్రవాహాల దృష్ట్యా అత్యవసర చర్యలు, సహాయక చర్యలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు జారీ చేశారు.జిల్లాలోని వాగులు, వంతెనలు, లోతట్టు ప్రాంతాలు, ప్రమాద సూచన కేంద్రాలపై నిరంతర నిఘా పెట్టాలని ఆదేశించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు చేయాలని సూచించారు.వాతావరణ శాఖ హెచ్చరికలను వెంటనే రైతులకు, ప్రజలకు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అత్యవసర సేవల సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్, రోడ్లు, త్రాగునీరు, వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.రానున్న రెండు రోజులు మొంథా తుఫాను ప్రభావంతో భారీవర్షాలు కురిసే అవకాశముండడంతో ప్రజలు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఇంటి నుండి చాలా అవసరమైతే తప్ప బయటకు వెళ్లకూడదని పొంగుతున్న వాగులు, నదులు, చెరువులను దర్శించడానికి వెళ్లొద్దని చెరువుల బండ్ ల పరిరక్షణకు స్థానిక శాఖలు చర్యలు తీసుకోవాలిరహదారులపై నీరు ప్రవహించే ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేసి రాకపోకలు నియంత్రించాలి శిథిలావస్థలో ఉన్న పాఠశాలలు, భవనాలలోని ప్రజలు, విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీ అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, విద్య, వైద్య, ప్రణాళిక, వ్యవసాయ, సంక్షేమ శాఖల అధికారులు, ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి శాఖ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

### భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సెలవు ప్రకటించిన కలెక్టర్



వరంగల్, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: వాతావరన శాఖ జిల్లా కు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో క్షేత్ర స్థాయి లో అధికారులు అప్రమత్తం గా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ నుండి కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి జిల్లాలోని అన్ని మండలాల్లో పరిస్థితులను సమీక్షించి సమర్ధవంతంగా నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, ఆర్డీఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా అత్యవసర సహాయార్ధం ప్రజల కొరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ 1800 425 3424 టోల్ ఫ్రీ నెంబర్ కు₹9154252936 మొబైల్ నంబర్ కు అదేవిధంగా వరంగల్ పట్టణానికి సంబంధించి ₹జిడబ్ల్యూ ఎంసీ ప్రధాన కార్యాలయం లో ఏర్పాటుచేసిన ₹కంట్రోల్ రూమ్ 1800 425 1980 టోల్ ఫ్రీ నెంబర్ కు 9701999676 నెంబర్లను సంప్రదించాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా జిల్లా మండల అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి ముఖ్యంగా తహసిల్దార్లు ,ఆశా వర్కర్లు, అంగన్వాడి వర్కర్లు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని తెలిపారు. తహసిల్దార్లు, ఎంపీడీవోలు తమ మండల పరిధిలోని గ్రామాలు జల మాయమయ్యే ప్రాంతాల్లో ఎటు వంటి ఆటంకాలు కలగకుండా పర్యవేక్షిస్తూ తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఉధృతంగా ప్రవహించే వాగుల వద్ద సంకేత బోర్డులు పెట్టాలన్నారు. అధికారులు 24 గంటలు అందుబాటులో ఉండి సేవలందించాలని కోరారు.

వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయ్యే అవకాశం ఉంటుందని, కావున రోడ్డు రవాణా విద్యుత్ సరఫరా లో అంతారం ఏర్పడి ప్రజలు ఇబ్బందులు పడకుండా రెవెన్యూ, విద్యుత్, రోడ్ల భవనాల శాఖ అధికారులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లొద్దని సూచించారు.వర్షాల వల్ల సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టాలని,మున్సిపల్ కార్పొరేషన్, మున్సిపాలిటీ, పంచాయితీ శాఖల ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేస్తూ ఎప్పటికప్పుడు క్లోరినేషన్ చేపట్టాలన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. పారిశుద్ధ్య, ఆరోగ్య సమస్యల పరంగా అధికారులందరూ అప్రమత్తంగా ఉంటూ ముంపు సమస్యలపై శ్రద్ధ వహించాలన్నారు.ఏమైనా అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి, వైద్య ఆరోగ్య, ఇరిగేషన్, పంచాయతీ , అగ్నిమాపక ,బల్దియా, కుడా, టౌన్ ప్లానింగ్, ఇంజినీరింగ్ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు తహసిల్దారులు ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తుపాను ప్రభావంతో రైతులు నష్టపోకుండా చూడాలి

### వర్షాల దృష్ట్యా ప్రజలు, రైతులు అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18004257109

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 (మేజర్ న్యూస్): తుపాను ప్రభావం వల్ల రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్లు, జిల్లా, మండల స్థాయి అధికారులు, తహసిల్దార్లతో టెలి కాన్ఫెరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల రైతులకు నష్టం వాటిల్లకుండా వ్యవసాయ, మార్కెటింగ్, రెవిన్యూ, డిఆర్డీఓ సంబందిత శాఖల అధికారులు సమన్వయంతో ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తరలించిన వరి ధాన్యం నిల్వలతో పాటు ఆయా ప్రాంతాల్లో ఆరబెట్టిన పంట ధాన్యం వర్షానికి తడిసి నష్టపోకుండా రైతులకు టార్పాలిన్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. తుపాను ప్రభావం గురించి రైతులకు తెలియజేస్తూ, అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. రానున్న రెండు రోజుల పాటు వరి కోతలు జరపకుండా రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యం పంపిన వెంటనే దిగుమతి చేసుకునేలా పర్యవేక్షణ జరపాలని, వెంటవెంటనే ట్రక్ షీట్లు తెప్పించుకుని ట్యాబ్ ఎంట్రీలు చేయించాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులు వారి వారి పరిధిలోని చెరువులను నిత్యం పర్యవేక్షిస్తూ ఏదైనా అత్యవసర మరమ్మతులు ఉన్నచో యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా అధికారులు కార్యస్థానంలో ఉంటూ 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్నారు. వర్షాల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమా యమైయ్యే ప్రాంతాల సమస్యకు సంబంధించిన ఫిర్యాదు లు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు, నదీ పరీవాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఆయా శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తూ, జిల్లాలో ఎక్కడ కూడా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తతతో వ్యవహరిం చాలని అన్నారు. విధుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ స్పష్టం చేశారు. లో లెవెల్ వంతెనలు, కాజ్ వేల మీదుగా వరద ప్రవాహం ఉన్న సమయాలలో రాకపోకలను నిషేధించాలని, చెరువులు, కాలువలు, నదులలో చేపల వేట, ఈత కోసం ఎవరూ వెళ్ళకుండా కట్టడి చేయాలన్నారు. పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తిస్తూ, అవసరమైన సమయంలో వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను అక్కడికి తరలించి ఆహారం, ఇతర సదుపాయాలు సమకూర్చేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వర్షాలతో వరద జలాలు ఏర్పడి సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితులు ఉంటే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు.

# జిల్లాలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం

## ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డా. శబరిష్

ములుగు క్రైమ్, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లా ఏటూర్ నాగారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో పది రోజులపాటు ఉచిత కంటి పొర చికిత్స శిబిరం సంతోష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పాల్గొని నిర్వాహకులు, సినీ





నటుడైన సంతోష్ ను అభినందించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ప్రజలు విస్తృతంగా స్పందించగా, సుమారు 1000 మంది ఈ శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. అందులో 168 మంది రోగులకు విజయవం తంగా శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ శివం ఉపాధ్యాయ ,ఎస్సైఐ ఇన్స్పెక్టర్ శంకర్, సి.ఐ ఏటూరు నాగారం అనుముల శ్రీనివాస్, ఎస్.ఐ రాజ్కుమార్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పత్తి రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

చిట్యాల, అక్టోబర్ 29 మేజర్ న్యూస్: మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామ పత్తి రైతుల సంఘం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం గ్రామంలో రైతు సంఘం సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి తెలంగాణ పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చింతల రజనీకాంత్ పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని హామీని విస్మరించిందని అన్నారు. కొంత మేరకు వందకు 40 శాతం రుణమాఫీ జరిగినప్పటికీ ఇంకా 60 శాతం రుణమాఫీ కాలేదని, తక్షణమే రుణమాఫీ చేయాలని అన్నారు. భారీ వర్షాల వల్ల పత్తి పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. వరి పంట కోత దశలో వర్షాలు పడడం వల్ల తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి సన్న ధాన్యం, దొడ్డు ధాన్యం కి బోనస్ ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో నూతన కమిటీ గ్రామ కార్యదర్శి బోరగాని రాజు, అధ్యక్షులు గుడిగాల సుమన్, సమ్మయ్యలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో లటికే రాజు, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



# 31వ తేదీన జరిగే, డి.ఈ.ఓ, కార్యాలయాల ముట్టడి

## తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ

ములుగు క్రైమ్, అక్టోబర్ 29: (మేజర్ న్యూస్ సూర్య): ఈనెల 31వ తేదీన రాష్ట్ర వ్యాప్తముగా జరిగే, డి ఈ. ఓ, కార్యాలయాల ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్,,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ వంట కార్మికులకు పిలుపునిచ్చారు, ప్రభుత్వం మెనూ చార్జీలు పెంచకుండా, నాణ్యమైన భోజనాలు అందించాలని, మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని ఒత్తిడి చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు.ఇప్పటికే 11 నెలల అల్పాహారం బిల్లులు పెండింగ్లో ఉన్నాయి అన్నారు. అలాగే కోడిగుడ్ల బిల్లులు 9 నెలలు పెండింగ్లో ఉన్నవి అన్నారు. వంట బిల్లులు ఆరు నెలలుగా, వేతనాలు 8 నెలలుగా పెండింగ్ లోనే ఉంటే,వంట కార్మికులు వంటలు ఎలా చేస్తారు అని ప్రభుత్వాన్ని,అధికారులను నిలదీశారు.అదీ కాక, ఒక్క కూరకు డబ్బులు చెల్లిస్తూ, రెండు కూరలు వడ్డించాలని ఒత్తిడి చేస్తే, ఆ నష్టం ఎవరు భరించాలి అన్నారు, అలాగే కోడిగుడ్డుకు ప్రభుత్వం ఆరు రూపాయలు చెల్లిస్తే,మార్కెట్లో రూపాయలు 7 నుండి 8 వరకు లభిస్తున్నది, ఈ నష్టాలు ఎవరు చెల్లిస్తారు అన్నారు,దానితో పాటుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానం ప్రకారం పదివేల రూపాయల వేతనాలు ఎప్పుడు చెల్లిస్తారు అన్నారు,,ఈ సమస్యలపై ప్రభుత్వాన్ని అధికారులను సంప్రదిస్తే ఏమాత్రం





పట్టించుకోకపోవడం వలన ,ప్రభుత్వం దృష్టికి మా సమస్యలు తీసుకుపోవాలని లక్ష్యం తో ,తప్పనిసరి పరిస్థితులలో ఈ నెల 31 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలలలో వంటలు బంద్ చేసి జిల్లా విద్యా శాఖ అధికారి కార్యాలయాల ముట్టడికి పిలుపునివ్వడం జరిగింది అన్నారు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఏఐటీయూసీ నాయకత్వం, తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర, జిల్లా,మండలాల నాయకత్వాలు, అంకిత భావంతో పాల్గొని జయప్రదం చేయాలని ప్రకటనలో పిలుపునిచ్చారు, ఇప్పటికైనా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్నాము, అలా జరగని పక్షంలో నవంబర్ 12 వ తేదీన కమిషనరేట్ కార్యాలయం ముట్టడికి గాను, చలో హైదరాబాద్ కు పిలుపునివ్వడం జరిగింది అన్నారు, ఆ పరిస్థితి రాకుండా, మమ్మల్ని ఇబ్బందుల గురి చేయకుండా ప్రభుత్వం, అధికారులు, శాసనసభ్యులు,మంత్రులు కృషి చేయాలని కోరారు.

# మోంథ తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలి

### పంట నష్టపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలి

### తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు

### బొమ్మకట్టి రమేష్ వర్మ



ములుగు క్రైమ్, అక్టోబర్ 29: (మేజర్ న్యూస్ సూర్య ): తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షం సూచనలు ఉన్నందున ప్రజలు మోంథ తుఫాన్ తో అప్రమత్తంగా ఉండాలని చిన్న పిల్లలను, వృద్ధులను బయటకు పంపించకూ డదు అని పెద్దవారు అత్యవసరం ఉం టేనే బయటికి వెళ్లాలని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కట్టిరమేష్ వర్మ అన్నారు. రమేష్ వర్మ మాట్లాడుతూ ఈదురు గాలులతో వచ్చే మోంథ తుఫాను వాళ్ళ బయటికి రావద్దని అకాల వర్షం కారణాలవల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని కష్టపడి పండించిన పంటలు నీట మునిగి రైతులకు ఎంతో నష్టం కలుగుతుందని మోంథ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని అని ప్రజాసేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ అన్నారు.2

# మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్



తాడ్వాయి అక్టోబర్ 29మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి కుమార్ యాదవ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మార్కెట్ ఆవరణలో మార్క్ ఫెడ్ మక్స్ మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులెవ్వరు కూడా దళారులను నమ్మి మోసపోవద్దని కొనుగోలు కేంద్రాలలోనే మొక్కజొన్నలు విక్రయించాలని ప్రభుత్వం అందించే మద్దతు ధర 2400 పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సొసైటీ సీఈఓ స్వాతి,ఏఈఓ దుర్గాప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పసర ఎస్ఐ పచ్చ కమలాకర్



గోవిందరావుపేట, అక్టోబర్ 29 (మేజర్ న్యూస్ సూర్య) : తుఫాను తీవ్రత దృష్ట్యా ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండా లని పసరా ఎస్సై అచ్చ కమలా కర్ కోరారు. ప్రస్తుతం చెరువు లు, కుంటలు నీటితో నిండి ఉన్నాయని చెరువులు మత్తడి పోసే సమయంలో వాగులు పొంగే అవకాశాలు ఉన్నాయని, వాగులు, మత్తడులు దాటే ప్రయత్నం ప్రజలు ఎవరూ చేయొద్దని చేపల వేటకు వెళ్ళొద్దని కోరారు. ద్విచక్ర వాహనదారులు, ప్రయాణికులు రోడ్లమీద వెళ్లే సమయంలో గుంతలను గమనించాలని, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రావాలని సూచించారు. ప్రజల రక్షణ కోసం 100కు అత్యవసర సమయాల్లో సహాయం కోసం కాల్ చేయాలని ప్రజా రక్షణ కోసం పోలీసులు నిరంతరం శ్రమిస్తారని తెలిపారు. అత్యవసర సమయాల్లో తమను సంప్రదించేందుకు 87126 70086, 8712670085 నెంబర్లను సంప్రదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

# రాయపర్తి లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం



రాయపర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మంతా తుఫాన్ ప్రభావంతో మండలంలోని అన్ని గ్రామాలలో బుధవారం ఎడతెరిపి లేకుండా కుండ పోత వర్షం కురుస్తూనే ఉంది ఈ అకాల వర్షాలతో మండలంలోని అన్ని గ్రామాలలో వరి పత్తి మొక్కజొన్న పంటలు తడిసి ముద్దయి నేల పాలయ్యాయి ఆరు గాలం కష్టపడి అందిన కాడికి అప్పులు తెచ్చి కష్టనష్టాలను ఓర్చి పండించిన పంటలు చేతికి అంది వచ్చే దశలో ఈ తుఫాను ప్రభావంతో వర్షాలు కురిసి కళ్ళముందే పంటలు నీటి పాలు అవుతుంటే ఆ రైతులు తీవ్ర ఆవేదన చెందుతూ ఆందోళనకు గురవుతున్నారు ఇలాగే వర్షాలు కురుస్తే తమ పంటలు చేతికి వచ్చేనా తెచ్చిన అప్పులు తేరే నా అంటూ మదన పడుతున్నారు ఇప్పటికే కోతలు కోసిన రైతులు ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు సెంటర్ లకు తరలించగా అట్టి ధాన్యాన్ని ఆరబెట్టుకునేందుకు వీలు లేకుండా పోవడంతో ధాన్యం చుట్టూ నీరు చేరడంతో ఆ ధాన్యం తడిసి ఆగం అయ్యే పరిస్థితి ఏర్పడింది ఈ తుపాను ప్రభావం ఇలాగే కొనసాగుతే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడనుంది నష్టపోయిన రైతులందరినీ గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వేడుకుంటున్నారు మండలంలోని

**మత్తల్లు దూకుతున్న చెరువులు కుంటలు**

**నేల పాలైన వరి పత్తి పంట పొలాలు**

**తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలు**

**నష్టపోయిన రైతులందరిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**కొత్తూరులో వాగులో కొట్టుకుపోయిన ఉపాధ్యాయుల కారు**

**గ్రామస్తుల సహాయంతో సురక్షితంగా బయటపడ్డ ఉపాధ్యాయులు**



కొత్తూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బుధవారం ఎప్పటి లాగానే విధులకు హాజరయ్యారు అయితే ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రభుత్వం మధ్యాహ్నం సెలవు ప్రకటించడంతో ఐదుగురు ఉపాధ్యాయులు ఒకే కారులో తిరిగి వెళుతుండగా గ్రామ శివారులో ఉన్న లో లెవెల్ వంతెన వద్ద వాగు ఉధృతికి తమ కారు నీటిలో చిక్కుకొని పంట పొలాల్లోకి వెళ్లిపోయింది ఇది గమనించిన గ్రామస్తులు వెంటనే వచ్చి




ఉపాధ్యాయులను రక్షించారు అనంతరం డాక్టర్ సహాయంతో కారును బయటకు లాగారు దీంతో ఉపాధ్యాయులకు పెను ప్రమాదం తప్పింది







## శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

**ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు.ప్రవీణ్ కుమార్**

**డీఈఓ రాజేందర్ కు కు వినతి**

భూపాలపల్లి టౌన్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: జిల్లా కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలపై చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కు ఏఐఎస్ఎఫ్ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా శ్రీ చైతన్య పాఠశాలను నడిపిస్తున్నారని అన్నారు. శ్రీ చైతన్య పాఠశాలలో ఫీజులు కట్టని విద్యార్థులను గంటల తరబడి క్లాస్ రూమ్ ముందు నిలబెట్టుతున్నారని, వారికి ఎటువంటి పరీక్షలకు అనుమతించకుండా విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ క్వాలిఫై టీచర్లు లేకుండా డిగ్రీలు పూర్తయిన వారితో చదువు చెప్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు చదువు చెప్పాలంటే తప్పకుండా ఉపాధ్యాయునికి బిఈడి పూర్తయి ఉండాలని నిబంధన శ్రీ చైతన్య పాఠశాల పాటించడం లేదని అన్నారు. వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలను తనిఖీ చేసి ఫీజుల పేరుతో విద్యార్థులను ఇబ్బంది గురి చేస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుక్స్ యూనిఫామ్ ఇతర పేర్ల మీద అనేక వాసులకు పాల్పడుతున్నారని ఈ దోపిడిని అరికట్టాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులకు ఉందని గుర్తు చేశారు. శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్, ఎండి అలీమ్ పాషా, అజయ్, హైమద్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ లో భారీ చేరికలు



## ఆశలు చూపడం తప్ప కాంగ్రెస్ హమీలు నెరవేర్చదు

**మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మల్హార్,అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు హమీల ఆశ చూపి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం.ఇంకా ఎన్నేళ్లయినా గవే ఆశలు చూపుతారే తప్ప ఏ ఒక్కటి నెరవేర్చరని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మంథని పట్టణంలోని రాజగృహాలో బుధవారం మల్హార్ మండలం అన్సాన్పల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాసర్ల రాజయ్య, మాజీ సైనికుడు భనోత్ రాజు కుమార్ (డిల్లీ రాజు), లావుడ్య రాణా సింగ్,ఇంజపూరి కుమార్ యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు ధరంసోత్ లక్ష్మణ్ నాయక్, నాంసాని కుమార్ యాదవ్, పెద్ద ఎత్తున సుమారు వంద మంది కాంగ్రెస్ పార్టీకి చెందిన గ్రామశాఖ, యూత్ కాంగ్రెస్, సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 24నెలల కాలంలో కాంగ్రెస్ పనితీరును ప్రజలు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లు పాలించిన కేసీఆర్ అప్పు చేసైనా పప్పు కూడు పెట్టిండని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అప్పులు చేసి ఢిల్లీకి మూటలు మోసుకు పోతుందని అన్నారు. రైతులు రైతుబంధు, రైతుబీమా, బోనస్ ఏదని అడుగుతుంటే అవమానాలకు గురవుతున్నారని ఆయన అన్నారు.అన్సాన్పల్లి వాసుల్లో చైతన్యం వచ్చిందని, తూర్పు నుంచే ఉద్యమంలా మొదలైందన్నారు.

ఇటీవలనే బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లోకి చేరిన సింగిల్ విండో డైరెక్టర్ రాజబాబు సైతం తిరిగి బీఆర్ఎస్లోకి రావడం జరిగిం దని, అయితే పాత వాళ్లు కొత్త వాళ్లను కలుపుకుని రావడం శుభసూచికమని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు జాగరి హరీష్, మాజీ జడ్పిటిసి గోనే శ్రీనివాస్ రావు ,మాజీ మంథని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుట్టపాక శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యాల రాజేందర్,తాడిచర్ల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నమనేని మధుసూదన్ రావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# వంచనగిరి - శాయంపేట రోడ్డు పనులను పూర్తి చేయాలి

## ఎమ్మెల్యే రేవూరికి వినతిపత్రం అందచేసిన పలు పార్టీల నాయకులు,యువకులు,గ్రామస్తులు



గీసుగొండ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శాయంపేట హవేలి నుండి వంచనగిరి మీదుగా వరంగల్కు వెళ్లే ప్రధాన రహదారి వంచనగిరి కస్తూర్బా స్కూల్ వరకు,అక్కడి నుండి స్తంభంపల్లి వరకు రహదారి నిర్మాణ పనులు గత రెండేళ్లుగా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కోరుతూ గ్రామస్థులు స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం అందచేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ రహదారి నిర్మాణంకోసం కంకర పోసి వదిలేయడంతో రహదారి గుంతల మయమై,రాత్రివేళల్లో ప్రయాణం ప్రమాదకరంగా మారిం దని, వర్షం పడితే వాహనదారులు ప్రమాదానికి గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.బస్సు సౌకర్యం లేకపోవడంతో మెడల్ స్కూలుకు వెళ్లే విద్యార్థులు రోజూ నడిచి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని,ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ డీఎస్పీ దామెర నర్సయ్య,బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్, మండల కాంగ్రెస్ నాయకులు దాడి శివ,గ్రామ పార్టీ అధ్యక్షుడు జులా రమేష్, యువనాయకులు అల్లం నాగరాజు, దామెరా అఖిల్,బర్ల రాము,వేముల కుమారస్వామి,అల్లం సుమన్, అల్లావుద్దీన్,తండా యకస్వామి,గాలి పృథ్వి, జక్కుల ప్రవీణ్, విష్ణు,శశి, రబ్బానీ,బోనాల శివ,తల్లపెల్లి కార్తిక్ తదితర గ్రామ యువకులు,ఆటో డ్రైవర్లు,కాంగ్రెస్,బీజేపీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిలిచిన రోడ్డు పనులు.. నిత్యం ఇబ్బందులు



### రోడ్డు నిర్మాణ పనులకు ఆధిపత్య పోరే కారణం ?

### రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలి

### బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు - కొంగర రవికుమార్



గీసుగొండ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): ఆధిపత్య పోరే రోడ్డు నిర్మాణానికి అడ్డంకి ఏర్పడుతున్నట్టు అనుమానం వస్తుందని గీసుగొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్ ఆరోపించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ శాయం పేట, వంచనగిరి,స్తంభంపల్లి గ్రామా లకు రోడ్డుపనులు ప్రారంభించి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికి పూర్తి చేయలేదని అన్నారు.దేశంలోనే అతిపెద్ద టెక్స్ టైల్ పార్క్ తమ గ్రామంలో ఏర్పాటు చేసిన,పక్క గ్రామమైన మంత్రి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేకపోవడం బాధాకరమన్నారు.ఇది కాంగ్రెస్ పాలనా వైఫల్యమా,లేక ఆధిపత్య పోరాటమా అని ప్రశ్నించారు.ప్రజలు నమ్మకంతో ఓటు వేసి గెలిపించారని,వారి సమస్యలు స్థానిక ఎమ్మెల్యే,మంత్రి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.రహదారి నిర్మాణ పనులు ఇప్పటికీ పూర్తి చేయకపోవడం పట్ల ప్రజలు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.ప్రభుత్వం వెంటనే సంబంధిత కాంట్రాక్టు చర్యలు తీసుకోవాలని,మరొక కాంట్రాక్టర్కు అవకాశం ఇచ్చి రహదారి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని,గ్రామస్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నట్లు రవికుమార్ పేర్కొన్నారు.

## సీనియర్ ఉపాధ్యాయులకి టెట్ నుంచి మినహాయింపు చేయాలి

### దేవా గ్రూపు ములుగు జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్



మంగపేట, అక్టోబర్ 29, సూర్య (మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థలో భాగంగా సీనియర్ ఉపాధ్యాయలకు టాలెంట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) నుంచి మినహాయింపు చేయాలని ములుగు జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2010 సంవత్సరం కన్నా ముందు డీఎస్సీ లో టాలెంట్ పరీక్ష లో సెలెక్ట్ అయి నియామకం పొంది ఇప్పుడు సర్వీసులో ఉన్న సీనియర్ ఉపాధ్యాయులను టెట్ ఉత్తీర్ణత ఖచ్చితంగా కావాలని నిర్ణయం సరియైన విషయం కాదని తెలిపారు . నియామకం పొందినప్పుడు ప్రభుత్వం నిర్బంధంగా రెండు సంవత్సరాలు అప్రెంటిస్ విధానం చేశారని, అట్టి అప్రెంటిస్ విధానం రద్దును ముందుండి సాధించామన్నారు. ప్రస్తుతం ఎటువంటి అప్రెంటి విధానం లేదని.. ఏ ప్రభుత్వమైనా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసినప్పుడు టెట్ అనే పదమున్నప్పుడు టెట్ క్వాలిఫై అయితేనే డిఎస్సి రాస్తారు కానీ, రాసిన 2000 డీఎస్సీలో టెట్ అనే పదం రాలేదని, ఇప్పుడు టెట్ రాయడం సబబు కాదు అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచ కప్పు శ్రీనివాస్ మాట్లాడుతూ నియామకాలు పొందిన ఉపాధ్యాయులకు మధ్యంతరంగా టెట్ ఉందని కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కి విన్నవించగా, విద్య హక్కు చట్టం 2009కి సవరణలు చేసి ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని చెప్పారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గారు తీగల రజిత, రవి, రమేష్,రఘు, వెంకటేశ్వర్లు, సిహెచ్ లక్ష్మయ్య, వెంకట నరేష్,పటా నాస్మా బేగం, రొయ్యూరి జమున,రంగు భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## మోంథా తుఫాను కారణంగా నేడు పాఠశాలలకు సెలవు

ములుగు క్రైమ్, అక్టోబర్ 29: (మేజర్ న్యూస్ సూర్య): మోంథా తుఫాను కారణంగా ములుగు జిల్లా కలెక్టర్ జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలలకు నేడు 30 గురువారం రోజున సెలవు ప్రకటించడం జరిగింది ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలోని పాఠశాలలకు ఈ సమాచారాన్ని వెంటనే తెలియజేసి, తగిన చర్యలు తీసుకోగలరని విద్యాశాఖ అధికారి తెలిపారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి



హనుమకొండ, అక్టోబర్ 29, మేజర్ న్యూస్: 'మొంథా'తుపాను నేపథ్యంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి అన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున వరంగల్, హన్మకొండ, జనగామ జిల్లాలకు రెడ్ అలెర్ట్ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. భారీ వర్షాల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ప్రజలకు అత్యవసర సేవల నిమిత్తం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశారని, మొంథా తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూమ్ ద్వారా సేవలను 24/7 పనిచేసే విధంగా కంట్రోల్ రూమ్ నెంబర్ 7981975495, టోల్ ఫ్రీ నెంబర్ 18004251115 ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుండి బయటకు రావొద్దని సూచించారు. వరదల కారణంగా అత్యవసర సేవల నిమిత్తం అందుబాటులో తీసుకువచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ప్రజలను కోరారు.

## మొంథా తుఫాను నేపథ్యంలో నేడు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలకు సెలవు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: మొంథా తుఫాను ప్రభావం దృష్ట్యా భద్రతా చర్యల్లో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యాల పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలకు నేడు 30 గురువారం సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణనలోకి తీసుకొని విద్యార్థులు, చిన్నారుల భద్రతా చర్యలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని ఆయన పేర్కొన్నారు.అన్ని మండలాల విద్యాశాఖాధికారులు, ప్రధానోపాధ్యాయులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిబ్బంది తమ పరిధిలోని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు ఈ సమాచారాన్ని తక్షణమే తెలియజేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. తుఫాను పరిస్థితులపై జిల్లా నియంత్రణ కేంద్రం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అత్యవసర సందర్భాల్లో వెంటనే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ముల్కనూరులో ఇంట్లో చోరీ



భీమదేవరపల్లి, అక్టోబర్ 29(మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరు గ్రామంలో బుధవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. గ్రామానికి చెందిన మహమ్మద్ తకిల్ పాషా ఇంట్లో దొంగలు ప్రవేశించి మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, రూ.90 వేల నగదును అపహరించారు. ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని అవకాశం చేసుకుని తలుపులు పగలగొట్టి దొంగలు చోరీకి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదుతో ముల్కనూరు పోలీస్లు సంఘటనా స్థలానికి చేరుకొని తనిఖీలు జరిపారు. క్లూస్ టీమ్ను రప్పించి ఆధారాల సేకరణ ప్రారంభించారు. కాగా, మండలంలో ఇటీవల దొంగతనాలు ఎక్కువ కావడంతో, ప్రజలను తీవ్ర భయభ్రాంతులకు గురవుతున్నారు.

## మిత్రునికి ఆర్థిక సహాయం



పరకాల,అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య: నడికుడా మండలం జడ్పీహెచ్ఎస్ 2006 2007 పదవ తరగతి బ్యాచ్ సోషల్ మీడియా వేదికగా ఐదు సంవత్సరాల క్రితం ఒక గ్రూపు తయారు చేసుకుని పదవ తరగతి మిత్రులకు ఏ అవసరం వచ్చినా మేమున్నాం అంటూ ముందుకు వస్తున్నారు. నడికుడకు చెందిన గోనెల వెంకటేష్ ఇటీవల ప్రమాదవశాత్తు కరెంటు పోల్ పై నుండి జారిపడగా విషయం తెలుసుకున్న తన తోటి పదవ తరగతి మిత్రులు 5000 ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో రంజిత్, ప్రశాంత్, రమేష్, సాయి, స్వామి రాజ్, శ్వేత, మమత, పావని తదితరులు పాల్గొన్నారు,

# భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### తొర్రూరు మండల తహసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు

తొర్రూరుఅక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుఫాన్ మూలంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తొర్రూరు మండల తహశీల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తొర్రూరు మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్నటువంటి చెరువులను జిపిఓలతో కలిసి పరిశీలించడం







జరిగింది. కంటాయపాలెం నుంచి గుర్తురు పోయే రోడ్డు పైన భారీకేడులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గుర్తూరు నుండి సోమవారం వెళ్లే ఈదుల వాగు పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతానికైతే ఇప్పుడు కురిసే వర్షానికి కొద్దిగా నీరు ప్రవహిస్తుందనీ వారు తెలిపారు.ప్రతి గ్రామంలో కూడా ప్రజలకు ఎలాంటి ఆస్తి నష్ట జరగకుండా ఆయా గ్రామాలలో జిపిఓలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమస్యలు ఏమైనా అత్యవసరము గా ఉంటే తప్పకుండా ఇట్టి సమాచారం తనకు ఎప్పటికప్పుడే తెలియపరచాలన్నారు. గ్రామీణ ప్రజలు భారీ వర్షాల మూలంగా కరెంటు స్తంభాలను పాత గోడల ఇండ్లలో నివాసం ఉండకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్య అత్యవసరమైతే వెంటనే జిపిఓలను సంప్రదించాలని గ్రామీణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నజీముద్దీన్ వీఆర్ఏ దూకుంట్ల శ్రీనివాస్ వివిధ గ్రామాల జి పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ తో రైతుల్లో ఆందోళన

### భారీ వర్షాలతో రైతులు అతలాకుతలం
### నేల వాలుతున్న వరి, మిర్చి ,పత్తి పంటలు
### పంట చేతికందే దశలో భారీ నష్టం



గణపురం రూరల్, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య: మొంథా తుఫాన్ తో రైతులను ఆందోళనకు గురి చేస్తోంది. వర్షాకాలం పూర్తయినప్పటికీ తుఫాన్ వర్షాలతో రైతులు అతలాకుతలమవుతున్నారు. వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో వరి పంటలు నేల వాలాయి. తిరిగి మళ్లీ తుఫాను వర్షం మొదలు కావడంతో మండలంలోని వివిధ గ్రామాల్లో బోరుబావుల కింద వరి నాట్లు వేసిన పంటలు మరో పది రోజుల్లో కోతలు కోసే సమయంలో వరి పంటలకు భారీ నష్టం వాటిల్లనుంది వరి తోపాటు పత్తి మిర్చి పంటలకు కూడా నష్టం వాటిల్లే పరిస్థితి కనిపిస్తుంది. గత రెండు సంవత్సరాలుగా రైతులను అకాల వర్షాలు వెంటాడుతున్నాయి ఆరుగాలం కష్టపడి పండించిన పంట వర్షాలతో దెబ్బ తినడం వల్ల పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితి లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నష్టాలను చవిచూస్తున్న



రైతులకు మొంథా తుఫాన్ శాపంగా మారుతుంది.



## పరీక్షలు వాయిదా.. పాఠశాలలకు సెలవు

నెక్కొండ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య తుఫాను ప్రభావంతో ఏడ తిరుపతి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో జిల్లా విద్యాశాఖ పరీక్షలను వాయిదా వేసింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం జరిగే పరీక్షను వాయిదా వేసి ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్యాల పరిధిలోని అన్ని పాఠశాలలకు సెలవు ప్రకటించారు సాయంత్రం వరకు ఇదే పరిస్థితి ఉండడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం కూడా పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సమ్మేటివ్ అసెస్మెంట్ వన్ పరీక్షలు అన్ని యాజమాన్యాల పరిధిలో ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తుండగా ఆయా పరీక్షలను కూడా వాయిదా వేశారు.తిరిగి ఎప్పుడు నిర్వహించాలలో తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# చలో హైదరాబాద్ దళిత

# ఆత్మగౌరవ ర్యాలీ విజయవంతం చేద్దాం

**- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ**



దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయి పైన అడ్వకేట్ రాకేష్ కిషోర్ కాలి బూటు వేయడం తగదని నిరసిస్తూ నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహార్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జనగామ జిల్లా ఇన్చార్జ్ బోడ సునీల్ మాదిగ అన్నారు. బుధవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడమటింటి నరసింహులు ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహార్యాలీ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. సుప్రీం కోర్టు ప్రధాన మూర్తి బిఆర్ గవాయి మీద అడ్వాకేట్ రాకేష్ కిషోర్ అను వ్యక్తి బూటుతో దాడి చేయడం రాజ్యాంగంపై దాడి చేయడమే అని, స్వతంత్రం వచ్చి 80 యేండ్లు కావొస్తున్న దళితుల మీద దాడులు జరుగుతూనే ఉన్నాయని.. దళితులు ఏ వ్యవస్థలో ఉన్న అవమానకరమైన సంఘటనలు పునరావృతం అవుతూనే ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గవాయి మీద జరిగిన దాడిపై ఢిల్లీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఢిల్లీ పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, జాతీయ మానవ హక్కుల కమిషన్ పూర్తిగా విఫలం అయ్యారని ఆయన దుయ్యబట్టారు. గవాయి మీద దాడికి పాల్పడిన రాకేష్ కిషోర్ పై కేసు పెట్టి అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దళితుల ఆత్మ గౌరవ మహార్యాలీ ప్రదర్శనలో వివిధ సంఘాలు, రాజకీయ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, దళిత సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి.హెచ్.పి.ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ స్వామి నాయక్ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొంగరి రాములు జోగు రవి ఉప్పుల యాకయ్య చింత యాకుబ్ జోగు కొమురయ్య చింత పరుశు రాములు బోడ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

- రైతులకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి
- ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారు
- తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి
- బీఆర్ఎస్ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి



దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): జనగామ జిల్లా వ్యాప్తంగా పత్తి మొక్కజొన్న వరి ఇతర పంటలు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ జనగామ జిల్లా నాయకులు అల్లం ప్రదీప్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను కకావికలం చేస్తున్న మొంథా తుఫాను ప్రభావం తెలంగాణ రాష్ట్రాన్ని తాకడంతో.. గత రెండు రోజులుగా ఎడవితెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతుల కల్లాలలో, ఐకెపి పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయించాలన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులతో మాట్లాడి పంట నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఈ విపత్తులో నష్టపోయిన రైతులను ఆదుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పంట నష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి తీసుకోవాలని ఆయన కోరారు.





# ఉప్పొంగి ప్రవహిస్తున్న పాలేరు వాగు

- పెద్దముప్పారం లోలెవెల్ బ్రిడ్జి వద్ద బారికేడ్లు ఏర్పాటు
- మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఎస్సై పిల్లల రాజు








దంతాలపల్లి,అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా తుపాన్ కారణంగా కురుస్తున్న ఆకాల వర్షాలకు మండలంలోని పెద్దముప్పారం, కుమ్మరికుంట్ల,రేపోని,రామానుజపురం,వేములపల్లి గ్రామాల సరిహద్దుల నుండి వెళ్లే పాలేరు వాగు ఉప్పొంగి ప్రవహిస్తుంది.పెద్దముప్పారం గ్రామ శివారులో పాలేరు వాగుపై ఉన్న లోలెవెల్ బ్రిడ్జి పై నుండి వరద ఉద్ధృతంగా ప్రవహిస్తూ ఉండడంతో ఎస్సై పిల్లల రాజు ఆధ్వర్యంలో బారికేడ్లను ఏర్పాటు చేసి రాక పోకలను నిలిపివేశారు.ఆయా గ్రామాల్లో భారీ వర్షాలకు చెరువులు,కుంటలు నిండి ప్రమాదకర రీతిలో ప్రవహిస్తున్నాయి.పాలేరు వాగు వద్ద,చెరువుల మత్తళ్ళ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి,రాకపోకలను నిలిపివేశారు. గ్రామ ప్రజలను అప్రమత్తం చేసినారు.వాగు ఉదృతంగా ప్రవహిస్తున్నందున ఎవరు కూడా చేపలు పట్టడానికి వెళ్లరాదని సూచించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండండి,ఇప్పటికే రోడ్లు జలమయం అయిపోయాయి.చెరువులు,కుంటలు నిండు కుండలా ఉన్నాయి.చెరువులు మత్తడి పొసే అవకాశం,వాగులు ఉప్పొంగి ప్రవహించే అవకాశం ఉన్నది.ఊర్ల ప్రయాణం చేసే వారు మత్తడి,వాగులు దాటే ప్రయత్నం చేయకండి రోడ్డు పై వెళ్ళేటప్పుడు గుంతలు గమనించండి,క్షేమంగా ఉండాలని,అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు రండి,మీ రక్షణే మా బాధ్యత అని ఎస్సై తెలిపారు.

# పాలేరు వాగు పై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలి

**- గ్రామస్థుడు ఈదురు శ్రీనివాస్**





దంతాలపల్లి, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): చిన్నపాటి వర్షానికే పెద్దముప్పారం గ్రామ శివారులో ఉన్న పాలేరు వాగు పొంగి పొర్లుతూ రాకపోకలకు అంతరాయం కలుగుతుంది.నిత్యావసర సరుకుల కొనుగోలు కొరకు మండల కేంద్రానికి వెళ్లాలన్నా, పొలాల్లోకి వెళ్లాలన్న గ్రామ ప్రజలు,రైతులు,వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .భారీ వర్షం పడితే పాలేరు వాగు ఉప్పొంగుతూ ప్రమాదకరంగా మారుతుందని, ప్రభుత్వాలు మారినా హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి మాత్రం మోక్షం కలగట్లేదని, గత ప్రభుత్వ ఆయాంలో దంతాలపల్లి - పెద్దముప్పారం మధ్యలో పాలేరు వాగు పై రూపాయలు 8 కోట్లతో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అయినా పనులు ప్రారంభించకపోవడంతో వానకాలంలో లోలెవల్ బ్రిడ్జి పై నుంచి నీరు ప్రవహించి రాకపోకలకు బందు అవుతున్నాయి.వెంటనే హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


## - తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ

చెన్నారావుపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : రానున్న 24 గంటలు మోంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కాస్త అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉనందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెన్నారావుపేట మండల తహసీల్దార్ దిలావర్ మహమ్మద్ అభిద్ అలీ అన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ బోర్డులు ముట్టుకోకూడదని తెలిపారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తున్నాయని మ్యాన్ హెరీల్లు, డ్రైనేజీలను గుర్తించి జాగ్రత్తలు పాటిస్తూ దాటాలన్నారు. అతి భారి వర్షాల వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అవసర మైతేనే తప్ప బయటకి రాకూడదని సూచించారు. చెరువులు, వాగులు కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదు మరియు సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు. అలాగే పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని బావుల వద్ద జాగ్రత్త వహించాలని తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో వెళ్లాలని కోరారు.సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాలో తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు, ప్రమాదాలు వాటిల్లకుండా పోలీస్ వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు రావద్దు
## - మీ రక్షణ మా బాధ్యత
## - ఎస్సై ప్రమోద్ కుమార్



పెద్దవంగర:అక్టోబర్ 29: (సూర్య న్యూస్): తుఫాన్ తీవ్రత ఎక్కువ ఉన్నందున ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షానికి గాను ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ప్రమోద్ కుమార్ సూచించారు. చెరువులు కుంటలు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నందున వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని,చాపలు పట్టడానికి వెళ్లవద్దని, ఇనుప తీగలను, కరెంటు స్తంభాలను పట్టుకోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితిలో తప్ప బయటకు ఎవరూ రావద్దని , రోడ్డుపై వెళ్లేటప్పుడు గుంతలను గమనిస్తూ నిదానంగా వెళ్లాలని, మీ రక్షణ మా బాధ్యత అని గుర్తు చేశారు.

# అకాల వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



కమలాపూర్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : మొంథా తుఫాన్ కారణంగా రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు ఒక ప్రకటనలో తెలిపారు. అవసరమైతే తప్ప ప్రజలు బయటకు వెళ్లొద్దని, వర్షం గాలివాన ఎక్కువగా ఉన్న సమయాల్లో ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు, చెట్లు,హోర్డింగ్‌లు, పాడైన గోడలు వంటి ప్రమాదకర ప్రాంతాల వద్దకు వెళ్ళకూడదు అన్నారు. నీటి ముంపు ప్రాంతాలు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో నివసించరాదన్నారు. సైడు కాలువలు నిండి ఇండ్లలోకి నీరు వచ్చినపుడు ప్రజలు 9989930714, 9182320178 ఈ ఫోన్ నంబర్ లను సంప్రదించాలని కోరారు

# అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## - రైతులకు ఎకరాకు రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించాలి
## - ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడతారు
## - తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి
## - కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ



కొడకండ్ల, అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): కొడకండ్ల మండలవ్యాప్తంగా పత్తి,వరి ఇతర పంటలు తుఫాను ప్రభావం వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరానికి రూ.50 వేలు పంట నష్టపరిహారం చెల్లించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ కొడకండ్ల మండలం అధ్యక్షుడు రామోజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను కకావికలం చేస్తున్న మొంథా తుఫాను ప్రభావం తెలంగాణ రాష్ట్రాన్ని తాకడంతో.. గత రెండు రోజులుగా ఎడవితెరిపి లేకుండా కూర్చున్న భారీ వర్షాలకు అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. రైతుల కల్లాలలో, ఐకెపి కొనుగోలు కేంద్రాలలో తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వం పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని కోరారు. పంట చేతికి వచ్చిందని సంతోషంగా ఉన్న సమయంలో ప్రకృతి వైపరీత్యం వల్ల రైతులకు కంటనీరే మిగిలిందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులతో వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి పంటల నష్టం అంచనా వేయించాలన్నారు. రైతులను ఆదుకునే విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే అప్పుల బాధలతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని రైతులతో మాట్లాడి పంట నష్టపరిహారం చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. ప్రభుత్వం ఈ విపత్తులో నష్టపోయిన రైతులను ఆదుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు. పంట నష్టం జరిగిన రైతులందరికీ నష్టపరిహారం అందించే దిశగా ప్రభుత్వం కృషి తీసుకోవాలని ఆయన కోరారు.

# పంట తల్లి విలాపం

## - ఉపాధ్యాయుడు బూర్గుల రవి





దంతాలపల్లి,అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలం కుమ్మరికుంట్ల గ్రామ ఎంపీపీ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు బూర్గుల రవి బుధవారం మొంథా తుపాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షానికి వరి పంటను చూసి పంట తల్లి విలాపాన్ని కవితా రూపంలో తన భావాన్ని వ్యక్తపరిచారు. కష్టమెంతో తెలిసిన నీ చేతి దోసిళ్ళలోన బీజమైతిని, నీ కనులకు అత్తుకొని ప్రార్థించగా దైవరూపమైన మొలకనైతిని, నీవు నా పాదాలు ముద్దాడగా పరవశించిన నారునైతిని, లి నీ చేతి వేళ్ళ ఆసరాగా భూమి తల్లి ఎదలోన నాటుకున్న నాటునైతిని, పచ్చగా పదిలంగా ఎదిగి నిన్ను కనువిందు చేసిన మొక్కనైతిని, గాలి కదలికలకు వేణు నాదమై నిన్ను ఆహ్లాద పరిచిన పైరునైతిని, నీ పొట్ట నింపుటకు నా పొట్ట చించుకుని ఎన్నుళ్ళు వేసిన బాలింతనైతిని, నీ ఆకలి తీర్చుటకు పాల కంకులు వేసిన పసిపాప తల్లినైతిని, లి విపత్తులనెదురించి నాలుగు మాసాలు నీతో సహజీవనం చేసి నీ సహచరినైతిని, నేడు వరుణ దేవుని శరా ఘాతానికి నడుము కీళ్ళు పట్టు తప్పి వెన్ను ఒరిగిన పండు ముసలినైతి, నీ కంచంలో బువ్వనయ్యేందుకు ప్రకృతిని ఎదిరించగా చూసి పరాజితనైతిని, అవును కదా ..! నీవైనా, నేనైనా ప్రకృతిని అనుసరించాలి కానీ పరి హసించకూడదు కదా.....! రైతుకు వరి పంట చేనుకు ఉన్న అవినాభావ సంబంధాన్ని చక్కని పదాల కూర్పుతో కవిత ద్వారా తెలియజేసిన రైతు బిడ్డ రవి.

# వాన హైరానా

## - అకాల వర్షాలతో ఆందోళన
## - అన్నదాత ఆగమాగం





కొడకండ్ల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): బుధవారం ఉదయం నుండి కొడకండ్ల మండలం లోని పలు గ్రామాలలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలతో రైతు పరిస్థితి ఆందోళనకరంగా మారింది. వానాకాలం ముగిసినప్పటికీ వానలు వీడకపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. చేతికి వచ్చిన పంటను పోయలేక బిక్కు బిక్కుమంటూ వర్షాలు ఎప్పుడూ తగ్గుతాయా అని ఎదురు చూస్తున్నారు. వరి కోసిన రైతులంతా ఫేమశాతం తగ్గించుకునేందుకు అనేక పాటలు పడుతున్నారు ఐకెపి కొనుగోలు కేంద్రాలకు తీసుకెళ్తే సిబ్బంది నిర్వాకంతో ధాన్యం వర్షానికి తడిసిపోతోంది తార్పాలెం కవర్లు సరిపడా అందుబాటులో లేకపోవడంతో సమస్య ఎదురవుతుంది మోతే తుఫాను ప్రభావంతో బుధవారం కురిసిన వానలతో పలు ప్రాంతాల్లో రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది రాబోయే రెండు మూడు రోజుల్లో వర్షాలు ఉన్నందున వరి కోతులను నిలిపివేయడమే మంచిదని అన్నదాతలు భావిస్తున్నారు అదేవిధంగా పత్తి రైతులు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చిలకల నుండి ఏరుకు వచ్చిన పత్తిని ఎండబెట్టలేక ఉన్నపత్తిని తీయలేక సతమతమవుతూ వర్షాలతో తీవ్ర నష్టం కలుగుతుందని భావించుకొని ఈ సంవత్సరం అన్నదాతలకు అకాల వర్షాలతో తీవ్ర నష్టం వాటిల్లింది. కొంతమంది రైతులు మేము వ్యవసాయం చేసినప్పటి నుండి ఈ విధమైనటువంటి నష్టం ఎప్పుడు జరగలేదు. దీపావళి పండగ ముగిసిన తర్వాత వానలు పడటం అనేది చాలా అరుదు అలాంటిది కాలానుగుణంగా మార్పునకు కోరుకొని వర్షాలు మరి వెంటాడుతున్నాయి.

## మడికొండ డంపింగ్ యార్డ్ ను వెంటనే

# తొలగించకపోతే ఆమరణ నిరాహార దీక్ష



కాజీపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, బీజేపీ వారంగల్ జిల్లా అధ్యక్షుడు గంటి రవి కుమార్ ఆదేశానుసారం బీజేపీ మడికొండ నాయకుల ఆధ్వర్యంలో మడికొండ డంపింగ్‌యార్డ్ సమస్యపై కాజీపేట లోని మీడియా పాయింట్ లో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ వారంగల్ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దువ్వ నవీన్ మాట్లాడుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మరియు కాంగ్రెస్ ప్రభుత్వం డిసెంబర్ 2025 నాటికి డంపింగ్‌యార్డ్‌ను పూర్తిగా తొలగిస్తామని హామీ ఇచ్చినా, ఇప్పటివరకు ఆ హామీ అమలు దిశగా ఎటువంటి చర్యలు కనిపించడం లేదని అన్నారు. మడికొండ డంపింగ్‌యార్డ్ కారణంగా స్థానిక నివాసులు, విద్యార్థులు, చిన్నారులు తీవ్రంగా ప్రభావితమవుతున్నారు. గాలి కాలుష్యం, వ్యర్థాల దహనం, నీటి కాలుష్యం, చర్మవ్యాధులు వంటి సమస్యలు విస్తృతంగా పెరిగాయని తెలిపారు. అంతేకాక, బయోమెడికల్ వ్యర్థాలు, కట్టడ వ్యర్థాలు కూడా ఈ యార్డ్‌లో వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ఈ సమస్యను అసెంబ్లీలో లేవనెత్తి, ప్రజల కోసం బయోమైనింగ్ యంత్రాలను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఈ సమస్య పరిష్కారానికి ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపినప్పటికీ, ప్రస్తుతం ఆ యంత్రాలను కూడా నిలిపివేశారు. సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు 30 ఎకరాల ప్రాంతంలో పేరుకుపోయి ఉన్నాయని చెప్పారు. మొదట జనవరిలో ఈ యార్డ్‌ను తరలిస్తామని ఎమ్మెల్యే నాగరాజు హామీ ఇవ్వగా, తరువాత మళ్లీ డిసెంబర్‌కి మార్చారు. ఇప్పటికీ ఆ పనుల్లో ఎటువంటి పురోగతి లేకపోవడంతో, ఈ సమస్యను కాంగ్రెస్ పార్టీ మరియు వారి ఎమ్మెల్యేలు కేవలం రాజకీయ లాభాల కోసం మాత్రమే వాడుకుంటున్నారని, ప్రజల సమస్యను పరిష్కరించే దిశగా ఏ చర్యలు తీసుకోవడంలేదని దువ్వ నవీన్ విమర్శించారు. అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్నప్పటికీ, ఈ మడికొండ డంపింగ్‌యార్డ్ సమస్యపై ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని, ప్రజల ఆరోగ్యాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూడా పార్టీ మారి అధికార పార్టీలోకి వచ్చినా కూడా ప్రజల సమస్యలను పట్టించుకోలేదని, ఈ డంపింగ్‌యార్డ్ కారణంగా ధర్మసాగర్, రాంపూర్, ఎల్కుర్తి ప్రాంతాలు కూడా ప్రభావితమవుతున్నాయని చెప్పారు. చాలా సార్లు స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, సీ.యం.హెచ్.ఓ, జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ లకు వినతులు సమర్పించినప్పటికీ ఇప్పటివరకు ఫలితం లేదన్నారు. డిసెంబర్ లోపల ఈ డంపింగ్‌యార్డ్ తొలగించకపోతే, బీజేపీ తరపున పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభించి, అమరణ నిరాహార దీక్షకు సిద్ధమవుతామని దువ్వ నవీన్ హెచ్చరించారు. ఈ సమావేశంలో 46వ డివిజన్ అధ్యక్షుడు పిట్టల రమేష్, పొనగోటి వెంకట్ రావు, రుత్విక్ రెడ్డి, మండల జనరల్ సెక్రటరీ కుక్కల రాకేష్, బైరీ సతీష్, మండల వైస్ ప్రెసిడెంట్ బండ రాజు, పండుగ రాజ్‌కుమార్, రొయ్యల సాంబమూర్తి, కుమార్, కార్తిక్, శివకుమార్, సాయి చరణ్, శరత్, నాని ఇతర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షపు నీటీలో పడి మహిళ మృతి



డోర్నకల్ అక్టోబర్29: మేజర్ న్యూస్ (సూర్య) : భారీ వర్షం కారణంగా నీరు ఇంట్లోకి చేరటంతో జారీపడి ఓ మహిళ మృతి చెందింన ఘటన డోర్నకల్ మండలంలోని ఉయ్యాలవాడ శివారు సత్యతండాలో చేటు చేసుకుంది. ఈ గ్రామనికి చెందిన రోషమ్మ బుదవారం వర్షం పడుతుండగా బట్టలు తీసేందుకు బయటకు వెళ్లి తిరిగి ఇంట్లోకి రాగ జరిపడి అక్కడిక్కడే మృతి చెందింది ఈ వార్త తెలిసి గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ప్రజలు వర్షం పట్ల అప్రమత్తంగా ఉండాలి

### – మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్



బచ్చన్నపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : వాతావరణ శాఖ తెలిపిన ప్రకారం రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నందున బచ్చన్నపేట మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆలింపూర్ మాజీ ఎంపీటీసీ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ మసూద్ తెలిపారు పాతవి లేదా పెంకుటిల్లాలో ఉన్నవాళ్లు జాగ్రత్తగా ఉండాలని అదేవిదంగా కరెంటు స్తంభాలకు విద్యుత్ తీగల కు దూరంగా ఉండాలి ముఖ్యంగా రైతులు కల్లాలలో వడ్లు తడవకుండా టార్పాలిన్ కప్పి ఉంచుకోవాలి వరి కోతలను వర్షాలు తగ్గేవరకు వాయిదా వేసుకోవాలి గ్రామాలలో వర్షాల కారణంగా ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున దవఖానాలలో ఆరోగ్య ఉప కేంద్రాలలో డాక్టర్లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు అందుబాటులో ఉండాలి అదేవిధంగా గ్రామాలలో గ్రామ కార్యదర్శి లు అందుబాటులో ఉండాలన్నారు.

## అకాల వర్షానికి నీట మునిగిన గ్రామం





చెన్నారావుపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : చెన్నారావుపేట మండలం బోజెరువు గ్రామంలో మొంథా తుఫాన్ ప్రభావంతో కుండపోత వర్షాలు కురిశాయి. ఫలితంగా గ్రామంలో అధిక వర్షపాతం నమోదు కాగా, వరద ఉధృతి పెరగడంతో గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఒక్కసారిగా వర్షపు నీరు తో హనుమాన్ గుడి, గుడిలోని హనుమాన్ విగ్రహం పూర్తిగా వరద నీటిలో మునిగిపోయింది. అంతేకాకుండా గ్రామంలో ఉన్న ఇళ్లలోకి నీరు చేరింది. రోడ్డుపై మోకాల్ల లోతు నీళ్లు రావడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు . అధికారులు తక్షణ చర్యలు తీసుకొని డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని గ్రామ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

## మొంథాతో చింత

### – ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

- నేల పాలైన పలు రకాల పంటలు, బిక్కుబిక్కుమంటున్న పశుపక్షాదులు
- అలుగు పోస్తున్న చెరువులు కుంటలు వాగులు, వంకలు
- భారీ నష్టంలో రైతన్నలు, ప్రభుత్వమే ఆదుకోవాలంటూ విన్నపాలు





పెద్దవంగర: అక్టోబర్ 29: (సూర్య న్యూస్ ): మొంథా తుఫాన్ ప్రభావంతో మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలో బుధవారం ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి రైతులకు చేతికందే పంట నేలపాలయ్యింది వరి పంట హార్వెస్టింగ్ చేసే దశలో ఈ తుఫాను ప్రభావంతో కురుస్తున్న వర్షానికి వరి పంట పూర్తిగా నేలమట్టమయింది. పత్తి,మొక్కజొన్న పంట కూడా నేలకొరిగింది. పశు పక్షాదులు సైతం బ్రతుకు జీవుడా అని బిక్కుబిక్కుమంటున్నాయి. ఈ తుఫాన్ ప్రభావంతో రైతులు చింతిస్తున్నారు. ఈ నేల పాలైన పంటలకు ప్రభుత్వమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు.

## రైతులకు కన్నీరు మిగిల్చిన మొంథా

### – నేలకొరిగిన వరి పంట



దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ ప్రభావంతో దేవరుప్పుల మండల వ్యాప్తంగా బుధవారం ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలలో చెరువులు కుంటలు కాలువలు వాగులు వంకలు ఉప్పొంగుతున్నాయి. వరి పత్తి మొక్కజొన్న పంటలు అధిక శాతంలో నేలకొరిగాయి. కొన్ని ప్రాంతాలలో వరద ముంచెత్తడంతో పంటలు పూర్తిగా నీటి మునగడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. మండల కేంద్రానికి చెందిన రైతు ఈదునూరి నరసింహారెడ్డి ఒక ఎకరం వరకు వరి పంట నేలకొరిగింది. పంట కోతకు వచ్చిన సమయంలో గాలివాన వచ్చి పూర్తిగా నేలకొరిగి నీట మునగడంతో మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా నష్టపరిచి కన్నీరు మిగిల్చిందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. సుమారు 80 శాతం మంది రైతులు మొంథా తుఫాను కారణంగా తీవ్రంగా నష్టపోయామని పలు గ్రామాలకు చెందిన బాధిత రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల భారీగా పంట నష్టం జరిగిందని, ప్రభుత్వం క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి పంటల నష్టం అంచనా వేసి మమ్మల్ని ఆదుకోవాలని బాధిత రైతు ప్రభుత్వాన్ని కోరారు.

# తుఫాన్ ప్రభావంతో డోర్నకల్ అతలాకుతలం

## జలదిగ్బంధంలో డోర్నకల్ రైల్వే స్టేషన్
## పరిస్థితిని సమీక్షించి తక్షణ చర్యలు చెప్పటిన కలెక్టర్



డోర్నకల్ అక్టోబర్29 మేజర్ న్యూస్ (సూర్య) : తుఫాన్ ప్రభావంతో డోర్నకల్ మండల వర్షాభావ పరిస్థితులతో అతలాకుతలంగా మారిపోయింది. డోర్నకల్ రైల్వే స్టేషన్లో భారీగా వరద నీరు చేరి కొన్ని గంటలపాటు రైల్లా రాకపోకలకు ఆటంకం ఏర్పడింది.ఎన్నాడు లేనివిధంగా ట్రాక్ లోకి భారీగా వరద నీరు చేరి ప్రయాణీకులు ఇబ్బంది పడ్డారు.స్థానికులు రైల్వే ప్రయాణికులకు వాటర్ బాటిల్స్ అందించారు. స్థానిక కుంటను బడారాజకీయ నేతలు, రియల్టర్లు కబ్జా చేసి అక్రమ వెంచర్లు ఏర్పాటు చేయడంతోనే వరద నీరు భారీ గా చేరింది.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో, మున్సిపాలిటీ పరిధిలోని వివిధ కాలనీలో వరద నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భారీ వర్షాల కారణంగా డోర్నకల్ రైల్వే స్టేషన్ లో నిలిచిన వాటర్ సంబంధిత రైల్వే, ఇరిగేషన్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది చేత క్లియర్ చేపించి, బుద్ధారం చెరువులోకి వరద నీటిని మళ్లిస్తున్న చర్యలను పరిశీలిస్తున్న దృశ్యం, స్టేషన్లో పరిస్థితిని సమీక్షిస్తూ రైల్వే అధికారులకు సూచనలు జారీ చేస్తున్న జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, రెవెన్యూ డివిజన్ అధికారి కృష్ణవేణి, స్థానిక తహసిల్దార్ ఇమ్మానియేల్, మున్సిపల్ కమిషనర్ నిరంజన్, పాల్గొన్నారు





## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని
# పురస్కరించుకొని రక్త దాన శిబిరం



### - భారీ వర్షాన్ని సైతం
### లెక్కచేయకుండా కదిలివచ్చిన యువత

పాలకుర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వుల మేరకు వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆధ్వర్యం లో పాలకుర్తి పోలీసుల ఆధ్వర్యంలో పాలకుర్తి మండల కేంద్రంలోని బషారాత్ ఫంక్షన్ హాల్లో వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్య రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. వర్ధన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని ,పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ రక్తనిధి సహకారంతో ఏర్పాటు చేసిన పోలీస్ అధికారులు, సిబ్బంది యువతకు స్ఫూర్తి కలిగించే రీతిలో ఈ రక్తదాన శిబిరంలో ముందుగా పోలీస్ అధికారులు రక్తందానం చేశారు. అనంతరం పోలీస్ సిబ్బందితో పాటు స్థానిక యువత, ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేసారు. ఈ సందర్భంగా స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఏసీపీ నర్సయ్య అభినందించడంతో పాటు వారికి పండ్లు, సర్టిఫికేట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ పోలీసులు కేవలం శాంతి భద్రతలను పరిరక్షించడమే కాదు సేవా కార్యక్రమాల్లోను ముందు వరసలో వుంటారని, ముఖ్యంగా రక్తదానంపై వున్న ఆపోహలను నమ్మకుండా ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టాలని సూచించారు. ఇట్టి రక్తాదాన శిబిరం లో 150 మంది యువత పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ జానకి రామ్ రెడ్డి , వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్,పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్, దేవరుప్పుల ఎస్సై సృజన్, వర్ధన్నపేట ఎస్సై సాయిబాబు జాఫర్ గడ్ ఎస్సై రామారావు,రాయపర్తి ఎస్సై రాజేందర్, పాలకుర్తి రెండవ ఎస్సై లింగారెడ్డి, ఎస్సై యాకుబ్ హుస్సేన్, కోడకండ్ల ఏ ఎస్సై రమేష్ పోలీస్ సిబ్బంది, హన్మకొండ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు ప్రతినిధులు డా. మదన్ మోహాన్, జి శ్రీనివాస్ , ఇతర పోలీస్ అధికారులు, మరియు రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ మార్కెట్‌ను సందర్శించిన డైరెక్టర్
### - వర్షంతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ధైర్యం



కొడకండ్ల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) గత 24 గంటలుగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యం తడవకుండా కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతుల పరిస్థితిని గమనించిన వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ దేశగాని నాగరాజు బుధవారం సాయంత్రం కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కొడకండ్ల కడుగుట తండా దాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.మార్కెట్ యార్డులో వర్షం కారణంగా తడిసిన వడ్లను పరిశీలించిన ఆయన, అక్కడున్న రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వెంటనే మార్కెట్ కమిటీ సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు. వర్షం కారణంగా ధాన్యం తడిసినా ప్రభుత్వం పూర్తి బాధ్యతగా కొనుగోలు చేస్తుంది. ఎవరి పంటకూ నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం అని అన్నారు. అలాగే ఆయన రైతులు పడుతున్న బాధలను చూసి మార్కెట్ ను సందర్శించడంతో రైతుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. వర్షం కారణంగా కొంత ఇబ్బంది ఉన్నప్పటికీ ప్రభుత్వ భరోసా లభించడంతో రైతులు ఊరట వ్యక్తం చేశారు.

## నవోదయ విద్యాలయం కావాలి



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్) : జనగాం జిల్లా మౌలిక సదుపాయాలు అన్నీ ఉన్న విద్య వెనుకబడిన ఉన్నది గ్రామీణ ప్రాంతాలలోని నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు కోచింగ్ కోసం వరంగల్ హైదరాబాదుకు వెళ్తున్నారు జనగామ నియోజకవర్గానికి అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటు చేయాలి నాగరత్న సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బి.రు. ఇస్తారి విజ్ఞప్తి చేస్తున్న జనగాం జిల్లా విద్య పరంగా నవోదయ విద్యాలయం కేంద్రీయ విద్యాలయం జనగాం జిల్లాకు మంజూరు కాలేదు కేంద్ర ప్రభుత్వాలు జనగాం జిల్లా అను పట్టించుకోలేదు నవోదయ విద్యాలయ కేంద్రీయ విద్యాలయానికి పసరమట్ల ప్రభుత్వ స్థలము ఐదు ఎకరాల స్థలము కేటాయించినారు కలెక్టర్ ప్రభుత్వానికి ప్రపోజల్ పంపించినారు జనగాం నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటర్ గ్రేట్ స్కూల్ మంజూరు కావాలి నిరుపేద విద్యార్థులు ఇతర జిల్లాలకు వెళ్లి చదువుకోవాల్సిన పరిస్థితి వచ్చింది.జనగాం జిల్లాకు విద్యాసంస్థలకు కావలసిన అన్ని సౌకర్యాలు ఉన్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ నవోదయ విద్యాలయం కేంద్ర విద్యాలయం మంజూరు చేయాలని జనగాం కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ విద్యాభివృద్ధికి తన వంతు సహాయ సహకార అందిస్తున్నారు ప్రభుత్వ జనగాం జిల్లా విద్యాబుగా మార్చాలని కోరుతున్నాం.

## మాజీ మంత్రి హరీష్‌రావు నీ పరామర్శించిన
## ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ జడ్పీటిసి



లింగాలఘణపూర్ అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,లింగాలఘణపూర్ మాజీ జడ్పీటిసి గుడి వంశీధర్ రెడ్డి పరామర్శించారు. హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ మరణించడంతో హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని, సత్యనారాయణ గారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

# ఆయుష్మాన్ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్): ఆయుష్మాన్ లో అసాధ్యాన్ని సాధ్యం చేసిన అద్భుతం! డాక్టర్ అభిలాష్ నేతృత్వంలో అత్యాధునిక చికిత్సతో అరుదైన ఆపరేషన్ విజయవంతం!" జనగామ లోని ఆయుష్మాన్ హాస్పిటల్ నందు బమ్మెర గ్రామానికి చెందిన కరినె వీరమ్మ వయసు 85 సంవత్సరాలు అనుకోకుండా ప్రమాదానికి గురై తొంటి బొక్క విరిగి ఆ ఎముక పలుచిన్న చిన్న ముక్కలుగా అయ్యింది. ఆమెకు రక్తహీనత కూడా ఉంది. ఇలాంటి పరిస్థితులలో ఆమె ఆయుష్మాన్ హాస్పిటల్ సంప్రదించగానే ఆయుష్మాన్ హాస్పిటల్ నందు ఎంతో అనుభవజ్ఞుడైన డాక్టర్ అభిలాష్ ఆమెను పరిశీలించి ఆమె కాలికి మరియు తొంటికి ఆపరేషన్ చేయాలని నిర్ణయించారు ఇలాంటి ఆపరేషన్ కేవలం కార్పొరేట్ హాస్పిటల్ నందు చాలా ఖర్చుతో మాత్రమే చేస్తారని తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు యశోద అపోలో ఆసుపత్రి నందు విచారించగా సుమారు 6 నుంచి 8 లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని తెలియజేయగాని వారు దిగ్భ్రాంతి గురై తిరిగి ఆయుష్మాన్ హాస్పిటల్ సంప్రదించారు. డాక్టర్ అభిలాష్ మానవత దృక్పథంతో అంగీకరించి ఆపరేషన్ చేయుటకు పూనుకున్నారు. చాలా తక్కువ డబ్బుల ఖర్చుతో ఇలాంటి జటిలమైన ఆపరేషన్లు డాక్టర్ అభిలాష్ మరియు అతని బృందం సహాయంతో విజయవంతంగా ఆపరేషన్ ని చేశారు. విజయవంతం అయిన వెంటనే ఆమె కుటుంబ సభ్యులు ఎంతో సంతోషంతో వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఇలాంటి ఆపరేషన్ నందు మత్తు ఇవ్వడానికి చాలా కష్టం అయినా యువ మత్తు డాక్టర్ కిరణ్ గారు సాహసించి ఆమెకు మత్తు అందించి ఆపరేషన్ చేయుటకు సహకరించారు డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి అనుభవంతో ఆ యొక్క ఆపరేషన్ ను దాదాపు నాలుగున్నర గంటలు నిర్వహించి విజయవంతం చేశారు ఇది జనగామ చరిత్రలోనే ఒక విజయవంతమైన ఆపరేషన్ అని తెలిపారు.



# భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- నీటిపారుదల అధికారులతో అత్యవసర సమావేశం
- స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డివిఎస్ వెంకన్న
- పాలకుర్తి తహసీల్దార్ మోర నాగేశ్వర చారి



పాలకుర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : రానున్న 24 గంటలు మొంథా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కాస్త అతిభారీ వర్షాలుగా మారే అవకాశం ఉనందున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో డి.ఎస్ వెంకన్న, పాలకుర్తి మండల తహసీల్దార్ మోర నాగేశ్వర చారి లు అన్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పాలకుర్తి మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో నీటిపారుదల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాల కారణంగా వాహన దారులు, రైతులు, ప్రయాణికులు నిర్లక్ష్యంగా వ్యవహరించ కూడదన్నారు. విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ బోర్డులు ముట్టుకోకూడదని తెలిపారు. అలాగే చలి తీవ్రత ఎక్కువగా ఉండటం మూలంగా చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కురుస్తున్న వర్షాల కారణంగా వర్షపు నీళ్ళు రోడ్లపై ప్రవహిస్తున్నాయని మ్యాన్ హెరీల్లు, డ్రైనేజీలను గుర్తించి జాగ్రత్తలు పాటిస్తూ దాటాలన్నారు. అతి భారి వర్షాల వలన ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నందున అవసర మైతేనే తప్ప బయటకి రాకూడదని సూచించారు. చెరువులు, వాగులు కుంటలు నీటితో నిండి ఉప్పొంగి ప్రమాద స్థాయిలో ప్రవహించినప్పుడు వాటిని దాటే సాహసం చేయరాదు మరియు సెల్ఫీల కోసం ఉదృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదలకు గురి కావద్దని తెలిపారు. అలాగే పాడుబడ్డ ఇళ్లలో నివసించరాదని బావుల వద్ద జాగ్రత్త వహించాలని తెలిపారు. వర్షం కారణంగా ప్రయాణ సమయంలో వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున వాహనదారులు పరిమిత వేగంతో వెళ్లాలని కోరారు. సాధ్యమైనంత వరకు అత్యవసర సమయాలో తప్ప మిగిలిన సమయాల్లో బయటకు రాకుండా ఉండడానికి ప్రయత్నించవలసిందిగా సూచించారు, ప్రమాదాలు వాటిల్లకుండా పోలీస్ వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పాలకుర్తి మండలంలోని కేంద్రం లో దర్ధపల్లి కి వెళ్లే దారిలో ప్రవహిస్తున్న వాగును ఆయన పరిశీలించారు. మండలంలోని గూడూరు బమ్మెర, వావిలాల చెరువులను ఆయన పరిశీలించారు. వావిలాల గ్రామానికి చెందిన దొంగరి శ్రీలత ఇల్లు కొరవడంతో ఆ కుటుంబాన్ని వావిలాల ప్రాథమిక పాఠశాలలో వారికి పునరావాసం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాలకుర్తి ఇరిగేషన్ ఏఈ పోగు వెంకటేష్, పాలకుర్తి ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ రవీందర్, ఆర్ ఐ లు నరసింహ నాయక్, రాకేష్ తదితరులు ఉన్నారు.





# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొల్లూరి నర్సింహులు శివ కుమార్



లింగాలఘణపురం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలం ప్రజలకు భారీ వర్షాలు కురిసే అవకా శం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి, భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు, వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని లింగాల ఘణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి నర్సింహులు శివ కుమార్ తెలిపారు. భారీవర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు, చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు. వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున, పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు. పిల్లలు, యువకులు చెరువులు, కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి, ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు, వర్షం సమయంలో చెట్ల కింద ఉండటం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంది అందువల్ల చెట్లకింద ఉండరాదు, చేపలు పట్టుటకు, పశువులను మేపడానికి బయటకి వెళ్లకూడదని తెలిపారు.

# తుఫాను ప్రభావంతో రైతులు, సిబ్బంది అలెర్ట్



జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్): జనగామ జిల్లా లో మొంథా తుఫాను ప్రభావం వల్ల కురుస్తున భారీ వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలని జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ కోరుతున్నారు. జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డు నందు మరియు ఇతర ప్రాంతాల్లో ఐకెపి మరియు ప్యాస్ సెంటర్లు) లలో రైతులు తగు జాగ్రత్తలు





తీసుకోవాలని కోరుతున్నాం. అదేవిధంగా సంబంధిత అధికారులు రైతులకు ఎల్లవేళల అందుబాటులో ఉండాలని అధికారులను కోరారు. రైతుల కోసం మార్కెట్ యార్డు లో టర్పాలిన్లు అందుబాటు ఉన్నాయి కావున రైతులు వడ్ల రాసులు మరియు వడ్ల బ్యాగులు వర్షం కి తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు మరియు ఇప్పటికే ఏఎంసీ లో సిబ్బంది ని కూడా అలెర్ట్ చేశాము అని అన్నారు. ఏఎంసీ లో ఉదయం నుంచి సిబ్బంది తో కలిసి ప్రత్యక్షంగా యార్డులో వడ్ల కుప్పలను పరిశీలించడం జరిగిందని వారు అన్నారు.

# నిండా ముంచిన మొంథా తుఫాన్

- ఎడతెరిపి లేకుండా కురిసిన వాన
- ఆగమైన అన్నదాత
- నేలమట్టమైన వరి, నీట మునిగిన పత్తి,మిరప
- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- స్థంభించిన జనజీవనం







కేసముద్రం,అక్టోబర్ 29: మొంథా తుఫాన్ అన్నదాతలను ఆగం చేసింది.. మంగళవారం రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో పలువురి రైతుల వరి పంట నేలవాలగా,మిర్చి,పత్తి పంట నీట మునిగాయి. గత ఒకటి రెండు రోజుల క్రితం కొంతమంది రైతులు తమ వరి పంటను కోసి పొలంలో వేసిన మెదలు నీటిలో మునిగాయి.భారీ వర్షం కారణంగా కేసముద్రం మండలంలోని అర్పనపల్లి గ్రామ శివారులోని వట్టి వాగు, నెక్కొండ మండలం వెంకటాపురం గ్రామం వద్ద ఉన్న వాగు, పెద్దకొరుపోలు గ్రామ సమీపంలోని వాగు, కేసముద్రం విలేజ్ దర్గా వద్ద ,ఈదులపూస పల్లి గ్రామ సమీపంలో ఉన్న వాగు పొంగి పొర్లడంతో కేసముద్రం మండలానికి గూడూరు,నెక్కొండ, తొర్రూరు ,మహబూబాబాద్ నుండి రాకపోకలు నిలిచిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షం వల్ల మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్, కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ తోపాటు రహదారులు మొత్తం జలమయం కావడంతో ప్రజలు ఇండ్ల నుండి బయటకు వచ్చే పరిస్థితి లేకపోవడంతో జనజీవనం స్తంభించిపోయింది. అంబేద్కర్ సెంటర్ జలమయం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఉన్న కల్వర్టును తొలగించి వరద నీరు ఉధృతంగా ప్రవహించేందుకు చర్యలు తీసుకోగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, జిల్లా ట్రాన్స్ పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి పనులను పర్యవేక్షించారు. కాగా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దగ్గర ఉండి కల్వర్టు పనులను పర్యవేక్షించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు ను మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి, ప్రజలు అభినందించారు. మండలంలోని వివిధ గ్రామాలలో పలువురు రైతులకు చెందిన వరి పంట నేలవాలి పోగా మిర్చి,పత్తి పంట నీటి మునిగిపోవడంతో అన్నదాతలు కన్నీటి పర్యంతమవుతున్నారు. నోటి కాడికి వచ్చిన పత్తి, వరి పంట నీటి పాలు కావడంతో తాము అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టామని,ఇక తమ పరిస్థితి ఏమిటని, తమను ఆదుకునేవారు ఎవరని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులను, వరద బాధితులను ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కాగా బుధవారం సాయంత్రం వరకు మండలంలో వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో ఏ సమయంలో ఏమి ప్రమాదం జరుగుతుందో నని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

# గొప్ప మనసు చాటుకున్న ఎస్సై



పాలకుర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ వెనకవైపున ఎర్ర మల్లయ్య కుంట వద్ద తాత్కాలిక గుడిసెలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్న బుడగ జంగాల కాలనీ,సందర్శించి, ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వారి గుడిసెలు మొత్తం, వరద నీటితో మునిగిపోయి, వారి నిత్యవసర వస్తువులు బట్టలు మొత్తం తడిసిపోయి, చిన్నపిల్లలు వృద్ధులు వర్షానికి తడిసి గజగజ వణుకుతున్న వృద్దులను మహిళలను చిన్నపిల్లలను చేరదీసి బీసీ హాస్ట హాస్టల్ అధికారులతో మాట్లాడి బీసీ హాస్టల్లో ఆశ్రయం కల్పించి వారిని అక్కడ ఉంచి, పాలకుర్తి ఎస్సై పవన్ కుమార్ తన గొప్ప మనసును చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై యాకూబ్ హుస్సేన్,హెడ్ కానిస్టేబుల్ సోమిరెడ్డి కానిస్టేబుల్ రాజ్ కుమార్ రమేష్,మారయ్య పాల్గొన్నారు. పోలీసు వారికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ తరుపున ధన్యవాదాలు మండల కేంద్రంలోని బీసీ హాస్టల్ వెనకాల నివాసం ఉంటున్న సంచారవృత్తుల వారి నీ వెంటనే స్పందించి ఆదుకొని బీసీ హాస్టల్ లో వసతి ఏర్పాటు చేసిన ఎస్సై,ఇతర పోలీసు సిబ్బందికి సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య, మండల కార్యదర్శి కొనకంటి కళింగ రాజు, జిల్లా నాయకులు జీడి సోమయ్య లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండల కార్యదర్శి కళింగరాజు సోషల్ మీడియాలో బుడిగజంగాలు కాలనీవాసులు ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వారి గుడిసెలు మొత్తం, వరద నీటితో మునిగిపోయని పెట్టగానే వెంటనే స్పందించిన పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ వారికి ఆవాసం కల్పించడం చాలా సంతోషమని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బేడ బుడగ జంగాలైన స్థిర నివాసము లేకుండా సంచార, చిరు వ్యాపారాలు చేసుకుంటూ పొట్ట పోసుకుంటున్నా వారు గుడారాలలో నివాసం ఉంటున్న అనేక సంవత్సరాలుగా ఆదుకోవాలని డబుల్ బెడ్ రూములు నిర్మించి ఇవ్వాలని అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించని వైనం కనిపించింది. నిన్నటి నుండి కురుస్తున్న ఎడతెరిపిలేని వర్షాల వల్ల సంచారవృత్తుల వారు ఏర్పాటు చేసుకున్న గుడారాలలోకి నీళ్లు చేరి వారి వంట సామాగ్రి, ఇతర వస్తువులు వరద నీటిలో కొట్టుకుపోతున్న దయనీయ స్థితిని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకురాగా వెంటనే పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ తన సిబ్బందితో హుటా హుటిన బాధితుల ఇండ్లలోకి వెళ్లి వారిని పరామర్శించి ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి బీసీ హాస్టల్లో వసతి ఏర్పాటు చేసినందుకు వారికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## భారీ వర్షం ఎఫెక్ట్ రహదారిపై అడ్డంగా పడిపోయిన చెట్టు

- సహాయక చర్యలు చేపట్టిన ఎస్సై సృజన్ కుమార్





దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామ పరిధి పాలకుర్తి - జనగామ రహదారిలో మొంథా తుఫాన్ ప్రభావం వల్ల గాలివాన బీభత్సంతో చెట్టు విరిగి రోడ్డుకి అడ్డంగా పడి రవాణాకు కాసేపు అంతరాయం కలిగిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. రవాణాకు అంతరాయం ఏర్పడుతున్నదనే సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై సృజన్ కుమార్ వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి జెసిబి సహాయంతో చెట్టును తొలగింపజేసి రవాణాకు అంతరాయం కలగకుండా పరిస్థితిని చక్కబెట్టారు.

## ఎడతెరిపి లేకుండా దంచి కొట్టిన వాన

- భారీ వర్షానికి పొంగి పొర్లిన వాగులు వంతెనలు
- పలు ప్రాంతాల్లో రాకపోకలు బంద్.
- రైతులను నిండా ముంచిన మొంథా తుఫాన్.
- ఇనుగుర్తిలో భారీ వర్షపాతం నమోదు.
- అప్రమత్తమైన పోలీస్,పంచాయతీ మరియు రెవెన్యూ అధికారులు





ఇనుగుర్తి, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ (సూర్య): మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షం కారణంగా ఇనుగుర్తి మండలంలో రైతుల పంట పొలాలు మరియు ఇండ్ల ఆవాసా ప్రాంతాలు పూర్తిగా జలమయం అయ్యాయి. కుండ పోతా వర్షం కారణంగా మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తిలో ఏకంగా భారీ వర్షపాతం నమోదయింది. ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షానికి వాగులు వంతెనలు పొంగి పొర్లడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వర్షం దెబ్బకు పలుచోట్ల రహదారిపై వృక్షాలు సైతం విరిగిపడ్డాయి. మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రైతులకు అపార నష్టం వాటిల్లింది. సుమారు వందల ఎకరాలకు పైగా పత్తి మరియు వరి పంటలు నీటమునిగాయి. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అప్రమత్తమైన పోలీస్,పంచాయతీ మరియు రెవెన్యూ అధికారులు వరద ప్రభావిత ప్రాంతాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎలాంటి ప్రమాదాలు తలెత్తకుండా జాగ్రత్తలు వహించారు. వర్షం కారణంగా వరద నీరు చేరి జలమయమైన ఆవాస ప్రాంతాలను గుర్తించిన పోలీస్ మరియు పంచాయతీ శాఖ అధికారులు జెసిబి వాహనంతో సహాయక చర్యలు చేపట్టారు.అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంట్లో నుండి బయటకు రాకూడదని, ఎట్టి పరిస్థితుల్లో ఎవరు కూడా చాపల వేటకు వెళ్లకూడదని అదేవిధంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న వారు సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని తాహసిల్దార్ తరంగిణి మరియు ఎస్ఐ కరుణాకర్ ప్రజలకు తెలిపారు. సహాయక చర్యల కోసం రెవెన్యూ మరియు పోలీస్ అధికారులను సంప్రదించాలని కోరారు.

# మొంథా తుఫాన్‌తో ఇండ్లకు నీళ్ళు చేరిన వైనం

- కన్నీరు మున్నీరు అవుతున్న గృహలక్ష్మి పథకం లబ్ధిదారులు
- దయనీయమైన స్తితిలో గూడు కరువైన కుటుంబాలు
- ఆపన్న హస్తం కోసం ఎదురుచూపు



ఆత్మకూరు అక్టోబరు 29, మేజర్ న్యూస్ (సూర్య):బుధవారం ఆత్మకూరు మండల కేంద్రం లోని తెలంగాణ ప్రభుత్వం గృహ లక్ష్మీ పథకంలో ఇల్లు మంజూరు చేస్తే ముగ్గు పోసుకొని అప్పులు చేసి పునాది వేసుకొని పిల్లర్లు నిలబెట్టుకొని ప్రభుత్వ ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుంటే రెండు సంవత్సరాలుగా మాకేమీ పట్ట దు అన్నట్లు అది బారాస గృహలక్ష్మి పేరు మీద పోసిన ముగ్గు అని ప్రభుత్వాలు చిన్నచూపు చూసినందున ఆ ఇల్లు ఆ కుటుంబాలు ఇల్లు లేక గడిచిన ఒక సంవత్సరం వర్షాలు కొంచెం తక్కువ పడినందున ఈ ప్రభుత్వంలో గృహ నిర్మాణావులకు కావలసిన ఆర్థిక సహాయం చేస్తారని రెండు సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎదురు చూసి ఈ స్థితికి దిగజారి, ఆ కుటుంబాలు కన్నీరు మున్నీరవుతున్నాయి. ఎడతెరిపి లేకుండా మూడు రోజులుగా వరుసగా కురుస్తున్న వానలకు నివసిస్తున్న పూరి గుడిసెలోకి నీరు చేరి ఆ కుటుంబాలకు నిలువ నీడ లేకుండా అయిపోయినది.బాదితులు తనుగుల శ్రీనివాస్,కాడబోయిన మ్నెగిలి తదితరులు స్తానిక ఎమ్మెల్యేను వేడుకుంటున్నామంటున్నారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న చెక్ డ్యామ్

- నేలకొరిగి నీట మునిగిన పంటలు
- ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళనలో ప్రజలు



దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : మొంథా ప్రభావంతో దేవరుప్పుల మండల వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తుపాను ధాటికి గ్రామాలు అల్లకల్లోలంగా మారాయి. భారీ వర్షాలు కురవటంతో వాగులు, వంకలు, చెరువులు, చెక్ డ్యామ్ లు ఉధృతంగా ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. భారీ ఈదురుగాలులకు కొన్ని ప్రాంతాలలో పంటలు నీలకొరిగి నీట మునిగాయి. ఏ క్షణాన ఏ ప్రమాదం ముంచుకొస్తుందో అని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెవెన్యూ, పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు. మొంథా తుపాను నేపథ్యంలో.. రాబోయే 24 గంటల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.


## భారీ వర్షాల కారణంగా పంటలు ధ్వంసం అవుతున్నాయి

### రైతులను వెంటనే ఆదుకోవాలని ప్రభుత్వాన్ని బీసీ సంక్షేమ సంఘం డిమాండ్



జనగాం జిల్లా. సూర్య ప్రతినిధి అక్టోబర్ 29 మేజర్ న్యూస్: భారీ వర్షాల కారణంగా జనగాం జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల్లో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పత్తి, వరి, కూరగాయలు, ఆకుకూరలు పూర్తిగా నీటమునిగిపోవడంతో రైతులు ఆర్థికంగా కుంగిపోయారు.రైతు అప్పు చేసి మరీ పంట పండిస్తే, ఇప్పుడు ఆ పంట మొత్తం తుఫాన్ ప్రభావంతో నాశనమైపోయిందని స్థానిక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పండుగ హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ "రైతుల ఏడాది కష్టం క్షణాల్లో నీటిలో కలిసిపోయింది. అప్పులు తీసుకుని పంటలు పండించిన రైతులు ఇప్పుడు నష్టంలో కూరుకుపోయారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుని, క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలి" అని విజ్ఞప్తి చేశారు.అలాగే ఆయన అన్నారు "రైతు బలం అంటే రాష్ట్ర బలం. రైతు కన్నీటి చుక్క నేలపై పడకముందే ప్రభుత్వం కదిలి సాయం అందించాలి. రైతు భవిష్యత్తును కాపాడటం ప్రభుత్వ ధర్మం" అని పండుగ హరీష్ ముదిరాజ్ తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఏఎంసీ చైర్మన్



కేసముద్రం,అక్టోబర్ 29: కేసముద్రం మున్సిపల్ కేంద్రానికి చెందిన బచ్చు తాండవ లక్ష్మి, లక్ష్మీ నారాయణ దంపతుల కుమార్తె ప్రణతి వివాహము వరుడు రాంనాథ్ తో స్థానిక హరిహర గార్డెన్ లో బుధవారం జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుక కు కేసముద్రం ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి నారాయణ రావు,గోపా డివిజన్ అధ్యక్షులు, కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్తలు వోలం చంద్రశేఖర్ వోలం గోవర్ధన గిరి తో పాటు ఎర్రంశెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తిరుగుతూ ప్రజల బాగోగులు తెలుసుకున్న సయ్యద్ రజాలి



కాజీపేట అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) మొంథా తుఫాన్ ప్రభావం వల్ల ఉదయం నుండి కురుస్తున్న భారీ వర్షానికి ఎగువ నుండి వస్తున్న వర్షపు నీరు దిగువ ప్రాంతంలో నివసిస్తున్న ఇళ్లలోకి, రోడ్లపై నుండి ఇళ్లల్లోకి వస్తున్న క్రమంలో 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ సయ్యద్ రజాలి భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండానే తడుస్తూ తోటి నాయకులు, తన స్నేహితులకు కలిసి డ్రైనేజీలో ఇరుక్కున్న చెత్త ను శుభ్రం చేస్తూ డివిజన్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ తిరుగుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో ఈదురుగాలితో కూడిన భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని, డ్రైనేజీలలో నీరు ఆగకుండా ఎప్పటికప్పుడు చెత్త మరియు ప్లాస్టిక్ కవర్లను శుభ్రం చేసుకోవాలని, చిన్న పిల్లల్ని ఎట్టి పరిస్థితుల్లోనూ బయటకు పంపించవద్దని, ముఖ్యంగా విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని అన్నారు.

## శ్రీ సోమేశ్వరాలయంలో కార్తీక దీపోత్సవం



పాలకుర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : శ్రీసోమేశ్వర లక్ష్మీన ర్సింహస్వామి ఆలయంలో కార్తీక మాస ఉత్సవాల్లో భాగంగా బుధవారం కార్తీక దీపోత్సవం వైభ వంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు కార్తీక దీపాలు వెలిగించారు. దీపోత్సవంలో పాల్గొన్న మహిళలకు తాంబూలం, ప్రసాదం వాయినంగా అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్ బాబు,ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, సిబ్బంది ,భక్తులు పాల్గొన్నారు.

## దంచి కొడుతున్న వాన

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- కేసముద్రం,ఇనుగుర్తి, నెల్లికుదురు సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ
- కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్





కేసముద్రం,అక్టోబర్ 29: మొంథా తుఫాన్ ప్రభావంతో వానలు దంచి కొడుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేసముద్రం,ఇనుగుర్తి, నెల్లి కుదురు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వై. సత్యనారాయణ, కేసముద్రం ఎస్ఐ క్రాంతి కిరణ్ ప్రజలను కోరారు. తుఫాన్ వల్ల వరద ఉధృతి పెరిగిందని, వాగులు వంకలు పొంగిపొర్లుతున్న నేపథ్యంలో కేసముద్రం, నెల్లికుదురు,ఇనుగుర్తి మండలాలలోని అన్ని గ్రామాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తుపాన్ తీవ్రత వలన సమీప చెరువులు, కుంటలు నిండుకుండలా మారాయని,చెరువులు, మత్తడి పోస్తున్నాయని ప్రజలు చేపలు పట్టడానికి, ఈత కొట్టడానికి ఎట్టి పరిస్థితులలో చెరువులు, కుంటల వద్దకు వెళ్ళవద్దని సూచించారు.వాగులు పొంగిపొర్లుతున్నందున ఎట్టి పరిస్థితుల్లో వాగులు దాటేందుకు ప్రయత్నం చేయవద్దని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని లేదా సలహా తీసుకోవాలని సూచించారు.రోడ్డు ప్రయాణం చేస్తుంటే రోడ్ల పైన ఉండే గుంతలు,నీటి ఉధృతి ప్రవాహపు మార్గాలు గమనించాలని తెలిపారు. తాము ప్రజల రక్షణ కోసమే ఉన్నామని, అత్యవసర పరిస్థితులలో తమను సంప్రదించాలని సూచించారు.పిల్లలు, పెద్దలు, వృద్ధుల్ని ఇంటిలో ఉంచి ప్రత్యేక జాగ్రత్త తీసుకోవాలని,అవసరమైతే పొరుగువారితో కలిసి సహాయం చేయాలని,ప్లీజ్ మీ భద్రతే మా బాధ్యత అని, అత్యవసర సమయంలో మాత్రమే బయటకు రండి అని,ఆ సమయంలో మీకు అవసరమైన అవసరాలు, సహాయం అందించబడు నని సీఐ సత్యనారాయణ, ఎస్ఐ క్రాంతి కిరణ్ ప్రజలకు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ




పాలకుర్తి అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలం ప్రజలకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని,అవసరం అయితే తప్ప బయటకు రావద్దని, రైతులు పొలాల దగ్గరకి వెళ్ళినప్పుడు కరెంట్ వైర్ల పట్ల జాగ్రత్తగా ఉండాలి,భారీ వర్షాలు కురుస్తున్నందున విద్యుత్ స్తంభాలు,వైర్లకు తాకకుండా తగు జాగ్రత్తలు ప్రజలు తీసుకోవాలని కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ తెలిపారు .భారీ వర్షాల వల్ల ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,వంకలు,చెరువులు వద్ద వరద ప్రవాహం అధికంగా ఉన్న చోట వద్దకి ఎవరు వెళ్లవద్దన్నారు.వర్షం నీటి వల్ల రోడ్డుపై వాహనాలు స్కిడ్ అయ్యే ప్రమాదం ఉన్నందున,పరిమిత వేగంతో వాహనాలు నడపాలని సూచించారు.పిల్లలు,యువకులు చెరువులు,కాలువల దగ్గరకు సెల్ఫీలు తీసుకోవడానికి,ఈత కొట్టడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు.శిథిలావస్థలో ఉన్న ఇండ్లలో ఉండకూడదు,వర్షం సమయంలో చెట్ల కింద ఉండటం వల్ల పిడుగుపాటుకు గురయ్యే అవకాశం ఉంది అందువల్ల చెట్లకింద ఉండరాదు,చేపలు పట్టుటకు,పశువులను మేపడానికి బయటకి వెళ్లకూడని తెలిపారు.

# తడిసి ముద్దయిన తరిగొప్పుల మండలం

- నేలవాలిన పంటలు.. రైతుల ఆశలు అడియాశలు
- అకాల వర్షం.. దెబ్బతిన్న పంటలు
- మండలంలోని పలు గ్రామాల్లో ఉరుములు, మెరుపులతో వాన
- పలు పంటలకు తీవ్ర నష్టం మరో 2 రోజులు వర్షాలు
- కుదేలవుతున్న అన్నదాత ప్రభుత్వమే ఆదుకోవాలి
- అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి



తరిగొప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ సూర్య : ప్రకృతి రైతన్నపై పగ పట్టిందా అన్నట్లుగా ప్రకృతి విలయతాండం చేస్తుంది తరిగొప్పుల మండలంలోనీ వందల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని మండల వ్యాప్తంగా ఉన్న రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు వరి పంట కొన్ని గ్రామాలలో పొట్టకొచ్చి ఈనే దశలో ఉన్న వరి, మరికొన్ని గ్రామాలలో వరి కోసే దశలో ఉన్న సమయంలో ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాటు బలమైన ఈదులు గాలులకు వరి పంటలు మొత్తం నేల కోరింది మక్కజొన్న తదితర పంటలు తడిసి ముద్ద అవుతున్నాయి పత్తి పంట చేనుపైనే మొలకస్తుందని కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . కొన్నిచోట్ల మార్కెట్‌కు తెచ్చిన ధాన్యం, మక్కలు తడిపోయాయిరాష్ట్రంలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురిశాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వాన బీభత్సం సృష్టించింది. ఈదురుగాలులతో కురిసిన వానకు వరి నేలవాలింది. వడగండ్లకు పలుచోట్ల పంటలు దెబ్బతిన్నాయి.. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి రహదారుపై పడ్డాయి. ముఖ్యంగా చెరువు కింద ఉన్న పంట పొలాలు పూర్తిగా నీట మునిగాయని సంబంధిత రైతులు వాపోయారు. ఇటీవల ముందుగా పోసుకున్న వరి నాట్లు కోసి రోడ్ల పైన వరి ధాన్యాన్ని ఆరబెట్టడంతో వర్షానికి ధాన్యం మొత్తం రోడ్ల పైన కొట్టుకుపోవడంతో రైతులు ఆరుకాలం కష్టించి చేతికందే సమయంలో ప్రకృతి రూపంలో వచ్చిన వర్షాన్ని చూసి రైతులు గుండెలు పగిలేలా రోదిస్తున్నాడు ఇప్పటికైనా వేలకు వేలకు పెట్టి పంట చేతికి వచ్చే సమయాన ప్రకృతి మాపై కన్నెర్ర చేసిందని మండల రైతులు వాపోయారు. మాకు ప్రభుత్వమే ఆదుకోవాలని లేదంటే చావే నాకు శరణ్యం అని వారు తెలిపారు.



# రాష్ట్రాన్ని నిండా ముంచిన మొంథా తుఫాన్

- జాతీయ విపత్తుగా ప్రకటించి అన్ని విధాల ఆదుకోవాలి
- బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు వెంకట్రాములు



హనుమకొండ, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ సూర్య, మొంథా తుఫాన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా దంచి కొడుతున్న భారీ వర్షాలతో చేతికొచ్చిన పంటలు నేలపాలు కావడంతో రైతాంగానికి కోలుకోలేని అపారమైన నష్టం వాటిల్లిందని దీన్ని జాతీయ విపత్తుగా గుర్తించి పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎన్నో వ్యయ ప్రయాసాల కోర్చి, రక్తాన్ని చెమటగా మార్చి రైతు కూలీలు పండించిన వరి నేల పాలు అయిందని, పత్తి తడిసి ముద్దయిందని, మొక్కజొన్న, కంది మొదలైన పంటలు సర్వనాశనమైనాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే అనేక విధాలుగా ఇబ్బందులకు గురై నష్టపోయిన సన్న, చిన్న కారు రైతులకు ఈ ప్రకృతి బీభత్సం సృష్టించిన నష్టం ఇంత అంతా కాదన్నారు. అనేక లోతట్టు ప్రాంతాలు జలమయమైనాయని పేదల ఇళ్లల్లోకి నీరు ప్రవేశించి ఇంట్లోని బట్టలతో సహా నిత్యవసర వస్తువులన్నీ తడిసి పాడైనాయని, అనేక ఇండ్లు దెబ్బతిన్నాయని, సర్వస్వం కోల్పోయిన వారికి పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని శ్రమజీవులైన వ్యవసాయ కూలీలు చేతివృత్తుల వారు అసంఘటిత రంగ కార్మికులు పనులు కోల్పోయి ఇబ్బందుల పాలౌతున్నారన్నారు . ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన భారీ వర్షాలతో జరిగిన నష్టాల వివరాలను సేకరించి వారిని అన్ని విధాల ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. బాధిత కుటుంబాలకు తాత్కాలిక సహాయంగా 20వేల రూపాయలు , 50 కిలోల బియ్యం ఉచితంగా అందించాలని వెంకట్రాములు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్సై బి శ్రావణ్ కుమార్**



లింగాలఘణపురం అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న మొంథా తుపాన్ ప్రభావం 3-4 రోజుల పాటు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అని వర్షాల సమయంలో అత్యవసర పరిస్థితులు తప్ప దూర ప్రయాణాలు వాయిదా వేసుకోవాలి. వరద ముంపు ప్రాంతాలు, నీటి వాగు వంకలు దాటకుండా జాగ్రత్తలు పాటించాలి. చిన్న పిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు వర్ష సమయంలో బయట తిరగకుండా ఇంట్లోనే ఉండాలి. ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు తక్షణమే స్థానిక అధికారులను సంప్రదించాలి.ప్రతి పౌరుడు తన పరిధిలో ప్రజలకు అందుబాటులో ఉండాలి. వర్షాల కారణంగా సమస్యలు ఎదుర్కొంటున్న వారికి వెంటనే సహాయం అందించాలి. అవసరమైతే ప్రభుత్వం, స్థానిక సంస్థలతో సమన్వయం చేసి సహాయక చర్యలు చేపట్టాలి.రాబోయే మూడు రోజుల వర్ష ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న జోగు యాదగిరిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



దేవరుప్పుల అక్టోబర్ 29 మేజర్ న్యూస్ (సూర్య): దేవరుప్పుల మండలంలోని మన్ పహాడ్ గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జోగు యాకన్న తండ్రి జోగు యాదగిరి అనారోగ్య కారణంతో జనగామ జిల్లా కేంద్రంలోని శ్రీ సాయి కృష్ణ నర్సింగ్ హెూమ్ నందు చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ల ఆదేశాల మేరకు హాస్పిటల్ కి వెళ్లి జోగు యాదగిరిని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని హాస్పిటల్ అధినేత టిపిసిసి సభ్యులు డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నల్లకుంట తండ గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు శ్రీనివాస్ బానోతు భాస్కర్ బానోతు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్తీక వనబోజనాలకు రావాలని మంత్రి సురేఖకు ఆహ్వానం



హనుమకొండ, అక్టోబర్ 29, మేజర్ న్యూస్ : నవంబర్ 16న జరుగనున్న ఓరుగల్లు ఉమ్మడి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతీయుల కార్తీక వన భోజనాలకు ముఖ్య అతిథులుగా రావాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ,అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను ఆహ్వానించినట్లు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచార్యులు తెలిపారు. బుధవారం హనుమకొండ రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించినట్లు తెలిపారు. విశ్వబ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్తీక వనభోజనాల సమ్మేళనానికి తప్పకుండా హాజరవుతానని మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.కృష్ణమాచార్యులు రచించిన ఆచార్య నాగార్జున విశ్వబ్రహ్మ,విశ్వ శిల్పి రామప్ప గ్రంథాలను మంత్రికి అందించారు.మంత్రిని కలిసిన వారిలో సంఘ రాష్ట్ర కార్యదర్శి, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సహాయ కార్యదర్శి డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,హనుమకొండ జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు నాగ సోమేశ్వరాచారి, రాష్ట్ర కార్యదర్శి సిద్దోజు వీరన్న తదితరులు ఉన్నారు.